PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 94 | విజయవాడ, బుధవారం 6 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 6 November 2024 | Rs

పులస చేపపై పరిశోధన

- అనేక పోషకాలు- దయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు ఔషధం
- నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ పివి కృష్ణకు పేటెంట్

6

ఒలింపిక్స్ నిర్వహిస్తాం

ఐఒసికి భారత ఒలింపిక్ సంఘం లేఖ

2

మెగా డిఎస్‌సితో పాటు ఆదివాసీలకు రిజర్వేషన్ చట్టబద్ధం చేసి

ప్రత్యేక డిఎస్‌సి ద్వారా పోస్టుల భర్తీ

మంత్రి లోకేష్‌కు వి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మెగా డిఎస్‌సితో పాటు ఆదివాసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత చేసి ప్రత్యేక డిఎస్‌సి ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆయన రాసిన లేఖను మంగళవారం మీడియాకు విడుదల చేశారు. మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి అవసరమైన ప్రకటన నవంబరు ఆరున ఇచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న సన్నాహాలను ఈ లేఖలో శ్రీనివాసరావు ప్రస్తావించారు. షెడ్యూల్డు ఏరియాలో నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పించే జిఒ 3ని 2020లో సుప్రీం కోర్టు రద్దుచేస్తే గత ప్రభుత్వం పునరుద్ధరించకుండానే జనరల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వడంతో ఆదివాసీలు ఆందోళనకు గురయ్యారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్‌సి ద్వారా ఏజన్సీలో గిరిజన సంక్షేమ, ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేస్తే ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. మెగా డిఎస్‌సితోపాటు ఆదివాసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత చేసి ప్రత్యేక డిఎస్‌సి ద్వారా ఎజెన్సీలో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

గిరిజన గురుకులం పోస్టులపై ...

గురుకులం(బైలా) నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం జనరల్ డిఎస్‌సిలో గురుకులం పోస్టులను కూడా విలీనం చేసిందని లేఖలో మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన గురుకులానికి ఉన్న స్వయం ప్రతిపత్తిని కూడా లెక్కచేయకుండా ఏకపక్షంగా ప్రభుత్వం పిజిటి 58 పోస్టులు, టిజిటి 446 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేయడం దారుణమని పేర్కొన్నారు. గిరిజన గురుకులంలో జోనల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తారని, కానీ జనరల్ డిఎస్‌సిలో మాత్రం జిల్లా యూనిట్‌గా నోటిఫికేషన్ జారీచేశారని, 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న టీచర్లను రెగ్యులర్ చేయకుండా జనరల్ డిఎస్‌సి ద్వారా స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులైన ఆదివాసీలను గెంటివేయొద్దని కోరారు. ఏజన్సీ ప్రాంత ఆదివాసీలకు ఉద్యోగ రిజర్వేషన్‌కు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూలు క్లాజ్(2) ప్రకారం చట్టబద్ధత కల్పిస్తామని ట్రైబల్ ఎడ్వయిజరీ కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఇప్పటికే ఆదివాసీ నిరుద్యోగులు తీవ్రమైన అభద్రతాభావం, ఆందోళనతో ఉన్నారని, నేటికీ పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకూ ఉపక్రమించకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు ఏరియాలో ఆదివాసీల భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గురించి స్పషంగా పేర్కొన్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూలు క్లాజ్(1)(2) ప్రకారం గవర్నర్, టిఏసి అనుమతి తప్పకుండా తీసుకోవాలని పేర్కొన్నారు. ఆదివాసులకు ప్రత్యేక భాష, సంస్కృతి ఉన్నాయని, గిరిజన భాష రాని ఉపాధ్యాయులను ఏజన్సీలో నియమించడం వల్ల ఆర్టికల్ 29, 32 లను ఉల్లంఘించినట్లు అవుతుందని తెలిపారు. కెజిబివి ఏకలవ్య మోడల్ స్కూల్స్‌తోపాటు గత ప్రభుత్వాల కాలంలో 1998, 2008లో సుమారు 400 మరియు 2000 డిఎస్‌సి ద్వారా 280 ఎస్‌జిటి పోస్టులను పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో మినిమం టైమ్ స్కేల్ ప్రాతిపదికన స్థానికేతరులతో గత ప్రభుత్వం భర్తీ చేయడం వల్ల ఆదివాసీలు ఉద్యోగం పొందుతామనే ఆశ, నమ్మకం కోల్పోయి తీవ్ర ఆవేదనతో ఉన్నారని వివరించారు. అధికారంలోకి వచ్చాక ఆదివాసీలకు నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని నాడు అరకు ఎన్నికల సభలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన విషయం విదితమేనని లేఖలో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌తోపాటు ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్ పోస్టుల భర్తీకి పునఃపరిశీలించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, భద్రతా, భరోసా కల్పించే చర్యలు తీసుకోవాలని మిగతా 2లో

2028 మార్చికి పోలవరం పూర్తి

- సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశం
- జనవరి నుండి డయాఫ్రం వాల్ పనులు : అధికారులు
- నేటి నుండి సాంకేతిక అంశాలపై మేధోమథనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పూర్తి నాణ్యతతో పోలవరం ప్రాజెక్టు పనులు 2028 మార్చి నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం (నేటి) నుండి నాలుగురోజుల పాటు పోలవరం ప్రాజెక్టు సాంకేతిక అంశాలపై మేధోమథన సదస్సు జరగనున్న నేపథ్యంలో అధికారులతో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టు వద్ద జరగనున్న ఈ మేథోమథనంలో కేంద్ర జలశక్తి శాఖ,సిడబ్ల్యుసి, పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులతో పాటు జియో టెక్నికల్ రంగంలో నిపుణులైన విదేశీ బృందం, ఢిల్లీ, చెన్నై, తిరుపతిలకు చెందిన ఐఐటి నిపుణులు పాల్గొననున్నారు. డయాఫ్రం వాల్, ఎర్త్ రాక్ ఫాల్ డ్యామ్‌లతో పాటు ప్రాజెక్టు నిర్మాణాలపై ఈ సదస్సులో చర్చ జరగనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆ అంశాలపై తాజా సమీక్షలో దృష్టి సారించారు. కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం, డిజైన్లు, ప్రణాళికపైనా చర్చించారు. అనుమతులు, సాంకేతిక, ఆర్థిక, సమస్యలు, సవాళ్లపై అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సిఎం సుదీర్ఘంగా మాట్లాడారు. 2028 మార్చి నాటికి పనులు పూర్తిచేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. వీలైనంత త్వరగా ఎడమకాలువ పనులు పూర్తి చేయాలని, కుడికాలువ విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పునరావాసం, పునర్నిర్మాణం పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుతో పాటు అన్ని రకాల పనులూ సమాంతరంగా చేయాలని సూచించారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఉన్న కాలువ కట్టలను బలోపేతం చేసి నీటి తరలింపునకు సిద్ధం చేయాలని చెప్పారు. పవర్ ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. పోలవరం పనులు వెంటనే ప్రారంభించేందుకు వీలుగా అన్ని అనుమతులూ పొందాలని సూచించారు.

పోలవరం ప్రాజెక్టుపై అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అధికారులు ఏం చెప్పారు ?

అంతకుముందు అధికారులు మాట్లాడుతూ ఇసిఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 2 పనుల్లో డీవాటరింగ్ పనుల ద్వారా డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టడానికి అనువైన పరిస్థితి ఉందని వివరించారు. వాల్ డిజైన్లను అనుమతి కోసం గతనెల 24న సిడబ్ల్యుసికి పంపించినట్లు, 1,396 మీటర్ల పొడవునా కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాల్సి ఉందని తెలిపారు. డిజైన్లకు అనుమతి వస్తే జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు. జనవరిలో డయాఫ్రం వాల్ పనులు చేపడితే పూర్తయ్యేందుకు ఖచ్చితంగా ఏడాది పడుతుందని నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఫేజ్-1లో భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు రూ.7,213 కోట్లు అవసరమని అధికారులు చెప్పారు. ఫేజ్-1లో ఇంకా 16,440 ఎకరాల భూసేకరణ జరపాల్సి ఉందని, 2025 ఏప్రిల్ నాటికి, భూసేకరణ, 2026 ఏప్రిల్ నాటికి ఆర్అండ్ఆర్ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిఎంకు తెలిపారు. కుడికాలువ సామర్థ్యాన్ని 30 వేల క్యూసెక్కులకు తీసుకెళ్లాలనే అంశంపైనా అధికారులు చర్చించారు. కొత్తగా మారో కాలువను నిర్మించడమా, లేక ఉన్న కాలువను విస్తరించడమా అనే అంశంపై చర్చిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. చింతలపూడి లిఫ్ట్ ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.2,463 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని అధికారులు చెప్పగా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై మాట్లాడుతూ రూ.2200 కోట్లు ఖర్చవుతుందని మంత్రి రామానాయుడు తెలపగా వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరి పెన్నా లింకేజ్ పనులకు అవసరమైన భూసేకరణ పనులు చేపట్టాలని సిఎం సూచించారు.

అన్ని ప్రయివేటు ఆస్తులూ సమాజ వనరులు కాదు

- సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు
- జస్టిస్ కృష్ణయ్యర్‌పై విమర్శలు సరికాదు
- జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియా అభ్యంతరం

7

జార్ఖండ్‌లో ఏడు గ్యారంటీలు

- రూ.450కే గ్యాస్, రూ.15 లక్షల బీమా, మహిళలకు రూ.2500
- ఇండియా బ్లాక్ మేనిఫెస్టో విడుదల

7

అమెరికాలో మొదలైన పోలింగ్ !

- ఓటు వేసిన హారిస్, ట్రంప్



వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తుది ఓటింగ్ మంగళవారం జరిగింది. పోలింగ్ సమయానికి వచ్చేసరికి రాష్ట్రానికి, రాష్ట్రానికి కొన్ని సార్లు కౌంటీకి, కౌంటీకి మధ్య కూడా తేడాలున్నాయి. నార్త్ డకోటా, న్యూహాంప్ షైర్‌లో పోలింగ్ ముగిసే సమయానికి కొన్ని రాష్ట్రాల్లో పోలింగ్ మొదలవుతుంది. చాలా రాష్ట్రాల్లో ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటలవరకు పోలింగ్ సాగింది. బుధవారం రాత్రికి గాని మొత్తం పోలింగ్ పూర్తి కాదు. క్యూలో నిల్చొన్న చివరి ఓటరు ఓటేసేవరకు పోలింగ్ కేంద్రం తెరిచే ఉంటుంది. పోలింగ్ ముగిసిన రాష్ట్రాల్లో తొలి ఎన్నికల ట్రెండ్స్‌ను బట్టి ట్రంప్, హారిస్ మధ్య నెక్ అండ్ నెక్ పోటీ నెలకొంది. కాబట్టి విజేత ఎవరో తెలుసుకోవడానికి ఎక్కువ సేపే ఎదురు చూడాల్సి ఉంటుంది. ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో కూడా ఈ ఇరువురి అభ్యర్థుల మధ్య స్వల్ప తేడా ఉన్నట్లు తాజా సర్వేలు తెలియజేస్తున్నాయి. ట్రంప్ సొంతర రాష్ట్రమైన ఫ్లోరిడాలోని పామ్ బీచ్ కన్వెన్షన్ సెంటర్ లో తన ఓటు హక్కు వినియోగించుకోగా, హారిస్ కాలిఫోర్నియాలో ఓటు వేశారు. అలబామాలో సాంకేతిక పరమైన సమస్య తలెత్తడంతో పోలింగ్‌కు కొద్దిసేపు అంతరాయమేర్పడింది. మొత్తం 18.6కోట్ల మంది అర్హులైన ఓటర్లు వున్నారు. ముందస్తు ఓటింగ్ అవకాశాన్ని ఉపయోగించుకుని సోమవారం నాటికి 8.2కోట్ల మంది తమ ఓటు వేశారు. హారిస్ ఎన్నికైతే అమెరికా తొలి మహిళా అధ్యక్షురాలు కానున్నారు. ప్రస్తుతం బైడెన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే దాదాపుగా కొనసాగించేలా హారిస్ ప్రతిపాదిత విధానాలు వున్నాయి. ఆర్థికాంశాల పట్ల ప్రజల ఆందోళనలను పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. మరోవైపు ట్రంప్ తాను ఎన్నికైతే అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసవాదుల తరలింపు కార్యక్రమం చేపడతానని ప్రకటించారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో విజేతను ప్రకటించడానికి నాలుగు రోజులు పట్టింది. అధికారాన్ని ప్రశాంతంగా బదిలీ చేయడానికి సహకరించాల్సిందిగా 47 రాష్ట్రాలు, మూడు అమెరికన్ కేంద్ర పాలిత ప్రాంతాల అటార్నీస్ జనరల్స్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థిగా

విజయగౌరి

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పిడిఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి పోటీ చేయనున్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ అధ్యక్షతన విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ప్రతినిధుల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా ప్రకటించింది. యుటిఎఫ్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, అధ్యాపక తదితర సంఘాలు ఆమె అభ్యర్థిత్వాన్ని బలపర్చాయి. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన విజయగౌరి ఉద్యమ నేతగా గుర్తింపు పొందారు. అదే జిల్లాలోని రామభద్రపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. 1980వ దశకంలో ఎస్ఎఫ్ఐ నుంచి ప్రస్థానం ప్రారంభించి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారు. యుటిఎఫ్ ఆధ్వర్యాన నిర్వహించిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. అంతకుముందు రాష్ట్ర సహాధ్యక్షురాలిగా పనిచేశారు.

పవన్ వ్యాఖ్యలు

హోం మంత్రిని అవమానించడమే

- బాబు పాలనపై వేరే అభిప్రాయానికి దారి తీయవా?
- ఎంఆర్‌పిఎస్ నేత మంద కృష్ణమాదిగ

చంద్రబాబుతో సమావేశమైన మంద కృష్ణమాదిగ బృందం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హోంశాఖ విషయంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు హోం మంత్రిని అవమానించడమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై వేరే అభిప్రాయానికి ఆస్కారమిచ్చేలా ఉన్నాయని ఎంఆర్‌పిఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వచ్చిన ఆయన అక్కడే మీడియాతో మాట్లాడారు. హోంశాఖ చూస్తున్న వంగలపూడి అనిత ఒక మాదిగ సామాజిక తరగతికి చెందిన మహిళనే విషయాన్ని పవన్‌కల్యాణ్ గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. పవన్‌కల్యాణ్ విమర్శను తాము మనసులో పెట్టుకుంటామని హెచ్చరించారు. మంచిచెడు విషయాలు ఏమైనా ఉంటే కేబినెట్లో మాట్లాడుకోవాలని అన్నారు. అన్నీ సక్రమంగా ఉండకపోవచ్చని తెలిపారు. ఆ విషయాలను బహిరంగంగా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. 'మాట్లాడుకోడానికి ముఖ్యమంత్రి ఉన్నారు. కేబినెట్ ఉంది, ఆ వేదికను వదిలిపెట్టి చిన్న పిల్లల మాదిరి మాట్లాడితే ఊరుకునేది లేదు' అని అన్నారు. శాంతిభద్రతలు సిఎం పరిధిలోని అంశమని, ఆ విషయాన్ని బహిరంగంగా ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలు తర్వాత మందకృష్ణ మాదిగ వచ్చి సిఎంను కలవడం, వెంటనే పవన్‌కల్యాణ్ ప్రకటనను ఖండిస్తూ మీడియా ముందు మాట్లాడడం చకచకా జరిగిపోయాయి. బుధవారం కేబినెట్ సమావేశం ఉన్న నేపథ్యంలో మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశం అయ్యాయి.. పవన్ వ్యాఖ్యలను తాము మనసులో పెట్టుకుంటామని మందకృష్ణ మాదిగ చెప్పడం పరోక్షంగా ఆయనను హెచ్చరించడమేనని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇక గ్రామీణ బ్యాంకుల విలీనం

- 43 నుంచి 28కి కుదింపు..!
- కేంద్ర ఆర్థిక శాఖ కసరత్తు
- ఎపిలోని నాలుగింటిపై దృష్టి

కోల్‌కత్తా : గత పదేళ్లలో పలు వాణిజ్య బ్యాంక్‌లను విలీనం చేసి వేల సంఖ్యలో ఉద్యోగాలకు ఎసరు పెట్టిన మోడీ సర్కార్.. తాజాగా గ్రామీణ బ్యాంక్‌లను కుదించడానికి కసరత్తు చేస్తోంది. దేశంలో ప్రస్తుతమున్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ (రీజినల్ రూరల్ బ్యాంక్)లను 28కి తగ్గించాలని ఆర్థికశాఖ యోచించింది. ఇందుకోసం ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదంతో కేంద్రం రోడ్ మ్యాప్‌ను రూపొందిస్తోంది. ఈ సంప్రదింపుల బాధ్యతను నాబార్డుకు అప్పగించినట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వ్యాపారులకు సులభంగా రుణాలివ్వడానికి ఆర్ఆర్‌బి చట్టం-1976 కింద గ్రామీణ బ్యాంకులు ఏర్పడ్డాయి. గ్రామీణ బ్యాంకుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం 50 శాతం వాటా ఉంది. మరో 35 శాతం స్పాన్సర్ బ్యాంక్‌కు, మిగతా 15 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ సహా 12 రాష్ట్రాల్లో ఒక్కటి కంటే ఎక్కువ గ్రామీణ బ్యాంక్‌లు సేవలందిస్తున్నాయి. కాగా తెలంగాణలో మాత్రం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఒక్కటే ఉంది.

విలీన ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న 15 ఆర్ఆర్‌బిలు విలీనం కానున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నాలుగు బ్యాంక్‌లు ఉన్నాయి.

వీటిలో కెనరా బ్యాంక్‌కు చెందిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ ఆధీనంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లు విలీన ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ నాలుగు బ్యాంక్‌లను ఒక్కటిగా చేసి.. కెనరా బ్యాంక్ కిందకు తీసుకురావాలని భావిస్తున్నట్లు సమాచారం.

ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన 3, బీహార్, గుజరాత్, జమ్మూకశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లో రెండేసి చొప్పున గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. 2004-05 నుంచి మూడు దశల్లో విలీనాలు చేపట్టడం ద్వారా 196 గ్రామీణ బ్యాంక్‌లు 43కు తగ్గించబడ్డాయి. దీంతో వాటి వ్యయాలు తగ్గుతాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఒకే రాష్ట్రం ఒక్క ఆర్ఆర్‌బి వల్ల ఆయా బ్యాంక్‌ల పనితీరు మెరుగుపడుతుందని ఆర్థిక సేవల శాఖ అధికారి పేర్కొన్నారు. ప్రభుత్వం రూపొందించిన రోడ్‌మ్యాప్‌పై స్పాన్సర్ బ్యాంక్‌ల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు.

కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామిపై ఎఫ్ఐఆర్

- ఆయన తనయుడు నిఖిల్, జెడిఎస్ నేత సురేష్‌పై కూడా

బెంగళూరు : సీనియర్ ఐపిఎస్ అధికారిని బెదిరించారన్న ఆరోపణలతో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామి, ఆయన కుమారుడు నిఖిల్ కుమారస్వామి, జెడి (ఎస్) నాయకుడు సురేష్ బాబులపై సంజయ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అడిషనల్ డిజిపి ఎం చంద్రశేఖర్ ఫిర్యాదుతో బిఎన్ఎస్ చట్టం సెక్షన్ 224 ప్రకారం ఈ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. శ్రీసాయి వెంకటేశ్వర మినరల్స్ (ఎస్ఎస్‌విఎం)కి మైనింగ్ లీజుకు అక్రమంగా అనుమతించారంటూ కుమారస్వామిపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన కేసును విచారిస్తున్న కర్ణాటక లోకాయుక్త దర్యాప్తు బృందానికి చంద్రశేఖర్ నేతృత్వం వహిస్తున్నారు. ఆయన కుమారస్వామిని విచారించడానికి కర్ణాటక గవర్నర్ అనుమతిని కోరారు. ఈ సందర్భంలోనే కుమారస్వామి సెప్టెంబర్ 28, 29 తేదీల్లో నిర్వహించిన మీడియా సమావేశాల్లో తనపై అసత్య ఆరోపణలు చేశారని చంద్రశేఖర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

'మిగులు' ముద్ర వేసి...!

- ఉప్పు భూముల పందారానికి కసరత్తు
- దేశ వ్యాప్తంగా 8,324 ఎకరాలు గుర్తింపు
- రాష్ట్రంలో 2,588 ఎకరాలు

ప్రజాశక్తి - అమరావతి

ఫైల్ ఫొటో

ఉప్పు భూములను ఏదోఒక పేరుతో కార్పొరేట్ల పరం చేయడానికి కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. భూముల వేలంపాటలో కార్పొరేట్ కంపెనీలు పాల్గొనడానికి వీలుగా నిబంధనలను నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇటీవలే నిబంధనలు సవరించిన విషయం తెలిసిందే. వాస్తవానికి అంతకు ముందునుండే ఈ దిశలో అడుగులు పడ్డాయి. కొన్ని దశాబ్దాల నుండి కార్పొరేట్ సంస్థలు ఈ భూములను తమకు అప్పగించాలని కోరుతున్నాయి. 1990వ దశకంలోనే ముంబాయిలోని ఉప్పు భూములపై కొన్ని కార్పొరేట్ సంస్థల కన్ను పడ్డటు సమాచారం. ఈ నేపథ్యంలో ఉప్పు భూముల్లో 'మిగులు'ను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. సాల్ట్ కమిషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఓ) పరిధిలో దేశ వ్యాప్తంగా ఉన్న 8,324.701 ఎకరాలను 'మిగులు భూముల'గా 2022లో కేంద్ర ప్రభుత్వ వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. మన రాష్ట్రంలో మొత్తం 2,587.864ఎకరాలను మిగులు భూములుగా గుర్తిచారు.

మిగులు భూమి అంటే....

'ఈ భూములను ప్రాథమికంగా ఉప్పు తయారీ కోసం లీజుకు ఇచ్చాం. కానీ, ఈ భూముల్లో ప్రస్తుతం ఉప్పు తయారీ కావడం లేదు. ఎస్‌సిఓ అవసరాలకు పోనూ 'అదనంగా' ఉన్నందున 'మిగులు'గా గుర్తిస్తున్నాం' 2022 వ సంవత్సరం ఏప్రిల్ 22వ తేది జారీ చేసిన ఉత్తర్వులలో కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర,కర్నాటక, గుజరాత్,ఒడిషా, పశ్చిమ బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఈ మిగులు ఉప్పు భూములను కేంద్రం గుర్తించింది. 'ఉప్పు సాగుకు వినియోగించకుండా, మిగులుగా ఉన్న ఈ భూములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, వాటి అనుబంధ సంస్థలకు కేటాయించడానికి వీలుగా ఉన్నాయి' అని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆ ఉత్తర్వుల్లో ప్రభుత్వ సంస్థలకే పరిమితం చేసినప్పటికీ మిగతా 2లో

దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీ : చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమమైనదిగా, పరిశ్రమలకు రాష్ట్రం అత్యుత్తమ కేంద్రంగా ఉండేలా చూడాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. డ్రోన్ తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే సంస్థలకు మంచి ప్రోత్సాహకాలు ఇవ్వడంతోపాటు ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని సిఎం పేర్కొన్నారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సంస్థ ఐదేళ్లలో చేపట్టాల్సిన లక్ష్యాలతో రూపొందించిన ఎపి డ్రోన్ పాలసీ 2024-29 ముసాయిదా పాలసీపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును డ్రోన్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పాలసీలో విధాన రూపకల్పన ఉండాలన్నారు. డ్రోన్ తయారీ సేవల రంగానికి సంబంధించి రాష్ట్రంలో మంచి వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజధాని అమరావతిని దేశంలోనే డ్రోన్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేయాలని సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సుధీర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సుధీర్ టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబును మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సుధీర్‌కు పార్టీ కండువా కప్పి సిఎం చంద్రబాబు పార్టీలోకి ఆయనను ఆహ్వానించారు. చేరికకు ముందు వైసిపికి, మున్సిపల్ ఛైర్మన్ పదవికి, కౌన్సిలర్‌గా సుధీర్ రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబుతోనే కుప్పం అభివృద్ధి సాధ్యమని తామంతా నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. ఆయనతో కలిసి నడిచేందుకు తాను అన్ని పదవులకూ రాజీనామా చేశానని తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు గడువు పెంచాలి

- ఎమ్మెల్సీ అశోక్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల చేర్పుల గడువును ఈ నెల 18 వరకు పొడిగించాలని టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఓటరు నమోదుకు ఈ నెల 6 వరకు గడువు ఉందని, నమోదులో ఉదాసీనత, నిర్లిప్తత కనిపిస్తోందన్నారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓ రకంగా నమోదైనా, తూర్పు, పశ్చిమగోదావరి నియోజకవర్గాల్లో నమోదు నడకన సాగుతోందన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

అర్చకుల వేతనాలు రూ.15 వేలకు పెంపు

- మంత్రి ఆనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రూ.50 వేలకు పైబడి ఆదాయం వచ్చే ఆలయాల్లో పనిచేసే అర్చకులకు చెల్లించే కనీస వేతనం రూ.15 వేలకు పెంచేందుకు సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వేతనాల పెంపు వల్ల 1,683 మంది అర్చకులకు లబ్ధి చేకూరుతుందన్నారు. కనీస వేతనం రూ.15 వేల కంటే తక్కువ పొందుతున్న అర్చకులకు కొత్త వేతనం కింద రూ.15 వేలు చెల్లించడం ద్వారా దేవాదాయశాఖకు రూ.10 కోట్ల వరకు అదనపు వ్యయం అవుతుందని తెలిపారు. ఇందులో కొంత భాగాన్ని సిజిఎఫ్ నుంచి చెల్లిస్తామని, మొత్తం లబ్ధిపొందే అర్చకులు 3,203 మంది అని మంత్రి పేర్కొన్నారు. దేవాదాయశాఖ 1987 (30 సెక్షన్)లోని 70 సెక్షన్‌ను అనుసరించి అర్చకులకు చెల్లించే కనీస వేతనాన్ని దేవాదాయశాఖ భరిస్తుందన్నారు. ఎన్నికల ప్రణాళికలో బ్రాహ్మణులకు ఇతర వర్గాలకు, అర్చకులకు, వేద పండితులు, వేదాధ్యయన విద్యార్థులకు ఇచ్చిన నిరుద్యోగ భృతితో సహా ఎన్నికల ప్రణాళికలోని అన్ని అంశాలను అమలు చేసిన ఏకైక శాఖ దేవాదాయశాఖ మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు.

సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో

భూ నిర్వాసితులకు నష్ట పరిహారం

- ఆర్‌అండ్‌ఆర్ కార్యాలయం ముందు వ్యకాస ఆందోళన
- నెలరోజుల సమయం కోరిన కమిషనర్

విజయవాడ గొల్లపూడిలోని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తున్న వి వెంకటేశ్వర్లు తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రాజెక్టుల కోసం భూమిని తీసుకున్న ప్రభుత్వం.. వాటిని కోల్పోయిన రైతులకు న్యాయం చేయలేదని, మూడు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హామీనిచ్చినా పరిష్కారానికి నోచలేదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యసాయి జిల్లాలో బెల్, నాసన్ కంపెనీలు సేకరించిన 800 ఎకరాలకు, అన్నమయ్య జిల్లాలో ముదివేడు రిజర్వాయర్‌కు తీసుకున్న 700 ఎకరాలకు పరిహారం ఇవ్వలేదని, వెంటనే ఇప్పించాలని కోరుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన మంగళవారం గొల్లపూడిలోని ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ కార్యాలయం ముందు వందలాదిమంది ఆందోళన చేపట్టారు. సమస్య పరిష్కరించేవరకూ అక్కడ నుండి కదలబోమని భైఠాయించారు.

ఈ సందర్భంగా వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా బెల్ కంపెనీ, నాసన్ కంపెనీలు మూడు గ్రామాల పరిధిలో 800 ఎకరాలకుపైగా భూమి సేకరించినా ఇప్పటికీ ఆర్‌అండ్‌అర్ కింద పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగిన ప్రజలపై ఏడు కేసులు పెట్టారని, ఇదెంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ ప్రాంతానికి వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఎన్నికల ముందు మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చినా ఇప్పటి వరకూ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఎవరికీ రూపాయి పరిహారం అందలేదని, పైగా అధికారులు తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తున్నారని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో ముదివేడు రిజర్వాయర్‌కు మూడు గ్రామాల్లో 700 ఎకరాలు తీసుకున్నారని, వారికీ పరిహారం అందలేదని వివరించారు. ఈ ప్రాంతంలో ఎకరాకు పది లక్షల నుండి రూ.15 లక్షల విలువైన టమాటాలు పండుతాయని తెలిపారు. అంత విలువైన భూమిని రైతుల నుంచి తీసుకుని వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. తమకు న్యాయం చేయాలని భూ యజమానులు ఆందోళనలు చేపడితే అధికారులు వేధింపులకు గురిచేశారని అన్నారు. దీంతో సహనం కోల్పోయిన లబ్ధిదారులు తాడోపేడో తేల్చుకునేందుకు కమిషనర్ కార్యాలయం వద్దకు వచ్చారని వివరించారు. సాయంత్రం వరకూ ఆందోన కొనసాగడంతో వారివద్దకు వచ్చిన కమిషనర్ తాను కొత్తగా వచ్చానని, నెలరోజులు సమయం ఇవ్వాలని కోరారు. అనంతరం కార్యాలయంలోకి వెళ్లి రైతులు వారి సమస్యలను కమిషనర్‌కు విన్నవించారు. దీనిపై నెలరోజుల్లో ప్రభుత్వానికి లిస్టు పంపి న్యాయం చేసేలా చూస్తానని తెలపడంతో రైతులు ఆందోళన విరమించారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే కమిషనర్ కార్యాలయం ముందే నిరవధిక నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రాష్ట్ర నాయకులు శివనాగరాణి, సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, పెద్దన్న, అన్నమయ్య జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ బస్సులు ప్రభుత్వమే కొనాలి : సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ఆర్‌టిసి ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేటు వ్యక్తులు కాకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు కోరారు. విజయవాడలోని ఆర్‌టిసి హౌస్‌లో సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావును మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను కొనకళ్ల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు సర్వీసును అమలు చేసే సందర్భంలో సంస్థకు కలిగే నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలని కోరారు. ఇదే సమయంలో ఆటో కార్మికులకు ఉపాధి తగ్గే అవకాశం ఉన్నందున వారిపై భారాలను తగ్గించి, ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆర్‌టిసి ఛైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. భవిష్యత్తులో ఈ అంశంపై అన్ని సంఘాలతో చర్చించి సరైన రీతిలో నిర్ణయాలు తీసుకుంటామని హామీనిచ్చిట్లు తెలిపారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్, ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జిలాని, రాష్ట్ర నాయకులు దొర తదితరులు కొనకళ్లను కలిసిన వారిలో ఉన్నారు.

మారుమూల ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలు

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటుచేసే వారికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులను ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం ఇంటర్ విద్యపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివి ఐఐటి, మెడిసిన్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫొటోలను దినపత్రికల్లో ప్రచురించేలా కసరత్తు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా మండలానికో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ అధ్యాపకులతో విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సులకు శిక్షణ ఇప్పించాలని సూచించారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎన్‌సిఆర్‌ఇటి పుస్తకాలు ప్రవేశపెట్టడంతోపాటు ప్రశ్నాపత్రంలోనూ మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య డైరెక్టరు కృతికా శుక్లా, సమగ్రశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టరు బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణ నిలుపుదల చేయాలి

- మంత్రి, అధికారులకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాఠశాల విద్య ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో విద్యా సంవత్సరం నుండి ముగిసే వరకూ పనిదినాల్లో ఏదో ఒక శిక్షణ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేస్తున్నారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. దీనిపై మంగళవారం నాడు మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్‌కూ వేర్వేరుగా లేఖలు రాశారు. 1990 నుండి నేటి వరకూ ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు తెచ్చుకుని అవి పెట్టిన సంస్కరణల్లో భాగంగా, ప్రస్తుతం సాల్ట్ పథకంలో భాగంగా శిక్షణలు ఇస్తున్నారని తెలిపారు. డిఎస్‌సి లేకపోవడం ఒక సమస్య అయితే ఉన్న ఉపాధ్యాయులను బడికి దూరం చేయడం మరో సమస్య అని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య ఎలా తగ్గుతుందో ఆలోచించాలని అంటూనే ఉపాధ్యాయులను తరగతి గదులకు దూరం చేస్తున్నారని అన్నారు. యాప్‌లో, బోధనేతర బాధ్యతలను రోజుల తరబడి చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల బోధనాసమయం హరించుకుపోతోందని తెలిపారు. ఇదే పద్ధతి అనుసరిస్తే ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుందని అన్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకుని ఉపాధ్యాయ శిక్షణ నిలిపేయాలని కోరారు.

సచివాలయ సిబ్బందితో కుటుంబ సర్వే

- ప్రతి ఇంటికీ జియో ట్యాగింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా కుటుంబాల సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వ హయాంలో గ్రామ వలంటీర్ల ద్వారా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేయగా, తాజాగా కూటమి ప్రభుత్వం ఏకంగా ఆయా ఇళ్లను జియో మ్యాపింగ్ చేయడంతో పాటు కుటుంబంలోని వారి వివరాలను కూడా సర్వే ఆధారంగా డేటా బేస్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది. నవంబరు 31న దీపావళి రోజున జరిగిన సిఎం సమీక్షలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు మంగళవారం జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇంటింటి సర్వే ఎప్పుడు ప్రారంభించాలి? ఎప్పటి లోగా పూర్తి చేయాలనే అంశాలు ఉత్తర్వుల్లో లేకపోయినప్పటికీ భవిష్యత్తులో సంక్షేమ పథకాల మంజూరు, తొలగింపుపై ఈ సర్వే ప్రభావం పడే అవకాశాలు లేకపోలేదనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, పిఎంఎవై 2.0 గృహాల మంజూరు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు అర్హులైన నిరుద్యోగుల జాబితాను ఎంపిక చేయడం, నిరుద్యోగ భృతికి అర్హులను గుర్తించడంతో పాటు పలు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా చేపట్టనున్న కుటుంబ సర్వే వల్ల కొంతమేర సంక్షేమ పథకాల లబ్ధిదారులు తగ్గే అవకాశం కూడా లేకపోలేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులను విడగొట్టి తాజాగా కొత్త కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగింది. నిజంగా కుటుంబాలు వేర్వేరుగా నివాసం ఉంటున్నారా? లేక ఉమ్మడిగా ఉంటూ సంక్షేమ పథకాల కోసం కార్డులను విడగొట్టాలని దరఖాస్తులు చేసుకుంటున్నారా అనే విషయం ఈ సర్వేతో తేటతెల్లమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కుటుంబ సర్వే అని అనగానే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కొంత మేర ఇబ్బందులు తప్పవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రత్యేక డిఎస్‌సి ద్వారా పోస్టుల భర్తీ

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. నవంబరు 11న ప్రభుత్వం నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంత స్థానిక ఆదివాసులకు నూరుశాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించే షెడ్యూలు ఏరియా ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని కోరారు. లేఖ కాపీని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి కూడా శ్రీనివాసరావు పంపించారు.

ఎబిపై పిటిషన్ నిరర్థకం

ప్రజాశక్తి-అమరావతి

రిటైర్డు ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ క్యాట్‌లో వేసిన కేసులో వెలువడిన ఉత్తర్వులను గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వేసిన పిటిషన్ నిరర్థకమైందని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఎబిని విధుల్లోకి తీసుకోవాలని క్యాట్ ఆదేశాల అమలును నాటి ప్రభుత్వం హైకోర్టులో సవాల్ చేసింది. క్యాట్ ఉత్తర్వులకు అనుగుణంగా గత మే 31న బాధ్యతలు చేపట్టిన నాడే రిటైర్డు అయ్యారు. ప్రభుత్వ వినతి మేరకు పిటిషన్ నిరర్థకమంటూ విచారణను మూసివేస్తూ డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది.

'మిగులు' ముద్ర వేసి...!

(మొదటిపేజీ తరువాయి)

ఈ ఏడాది ఆగస్టులో జారీ చేసిన ఉత్తర్వులలో భూమల వేలం పాటలో పాల్గొనే అవకాశాన్ని, వాటిని సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో ప్రైవేటుకు కట్టబెట్టడానికే 'మిగులు భూముల' అంశాన్ని కేంద్రం తెరమీదకు తెచ్చిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మన రాష్ట్రంలో....!

మన రాష్ట్రంలో గుర్తించిన దాదాపు 2,588 ఎకరాల మిగులు భూమిలో సాల్ట్ కమిషన్ అధికారికంగా మిగులు భూమిగా గుర్తించి, ఎటువంటి వివాదాలు లేని భూమి 1737.71 ఎకరాలు ఉంది. ఈ భూముల్లో వివిధ కారణాల రీత్యా కొన్ని సంవత్సరాలుగా ఉప్పు సాగుచేయడం లేదని సాల్ట్ కమిషన్ పేర్కొంది. అయితే, ఆ కారణాలేమిటో పేర్కొనలేదు. ఇవిగాక, 567.25 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయని.200.45 ఎకరాలు వివాదాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. మరో 78.88 ఎకరాల్లో నివాస భవనాలు, డిపార్ట్‌మెంట్‌కు చెందిన కట్టడాలు, రోడ్లు ఉన్నాయని. 3.574 ఎకరాలను వివిధ ప్రభుత్వ సంస్థలకు లీజుకు ఇచ్చి ఉన్నట్లు పేర్కొన్నారు. వివాదాలను పరిష్కరించి ఈ మొత్తం భూమిని లీజుకు ఇవ్వడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో వివాదాలు లేని మిగులు భూమి అత్యధికంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

అదాని కోరిన భూముల సంగతేంటి?

అదాని సంస్థ తమకు అప్పచెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన ఉప్పు భూములు అధికారులు సిద్ధం చేసిన ఈ జాబితాలో లేకపోవడం గమనార్హం. పోర్టు అభివృద్ధి కోసం కృష్ణపట్నం వద్ద దాదాపు 750 ఎకరాల భూములను తమకు కేటాయించాలని ఆ సంస్థ కోరిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ భూముల్లో కూడా కొన్ని సంవత్సరాలుగా రైతులు ఉప్పు సాగుచేయడం లేదు. పోర్టు కార్యక్రమాలతో కాలుష్యం పెరిగిపోవడం, ఉప్పు భూముల్లో కూడా బూడిద పోగవుతుండటంతో రైతులు సాగు మానుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, 2022లో అధికారులు రూపొందించిన ఉప్పు సాగు చేయని భూముల జాబితాలో వీటిని చేర్చలేదు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అల్లూరు, తడ కండ్రిగ వద్ద ఉన్న భూములను మాత్రమే ఆ జాబితాలో చేర్చారు. దీంతో సాగు చేయని ఉప్పు భూముల కేటగిరిలో కృష్ణపట్నం భూములను కూడాచేర్చి నోటిఫికేషన్ ఇచ్చి. ఆ తరువాత వేలం ప్రక్రియ నిర్వహిస్తారా, లేక నేరుగా వేలం తంతును పూర్తి చేస్తారా అన్నది చూడాల్సిఉంది.

సాగు చేయనంత మాత్రాన...

ఉప్పు సాగు చేయనంతమాత్రాన పర్యావరణ రీత్యా ఈ భూముల కున్న ప్రాధాన్యత పోతుందా? అంటే 'పోదు' అన్నదే సమాధానం. ఉప్పు సాగుతో నిమిత్తం లేకుండా ఈ భూముల ప్రాధాన్యత కొనసాగుతుంది. సముద్ర మట్టానికన్నా ఈ భూములు దిగువకు ఉండటమే దీనికి కారణం. అందువల్ల ఉప్పు సాగుతో నిమిత్తం లేకుండా ఆటుపోట్ల సమయంలో ఈ భూముల్లోకి సముద్రపు నీరు పారుతూఉంటుంది. అలా సముద్రపు నీరు వస్తున్నంత కాలం ఆ భూములకున్న నీటిని స్పాంజ్‌లాగా పీల్చుకునే ప్రత్యేక స్వభావం కొనసాగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆ స్వభావమే తీర ప్రాంతాన్ని వరదల నుండి కాపాడుతుంది. అభివృద్ధి పేరిట ఆ ప్రత్యేక స్వభావాన్ని దెబ్బ తీస్తే అది తీరప్రాంతానికి ముప్పుగా మారే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధం

- ఐఒసికి భారత ఒలింపిక్ సంఘం లేఖ



న్యూఢిల్లీ: విశ్వక్రీడలు నిర్వహించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. స్వదేశంలో తొలిసారి ఒలింపిక్స్ నిర్వహించేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని భారత ఒలింపిక్ సంఘం(ఐఒఓ) మరోసారి స్పష్టం చేసింది. 2036లో జరుగబోయే విశ్వ క్రీడల హక్కుల సాధన కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసి)కి అక్టోబర్ 1న 'లెటర్ ఆఫ్ ఇంటెంట్'ను సమర్పించింది. ఈ విషయాన్ని మంగళవారం కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ కార్యాలయం వెల్లడించింది. 'ఒలింపిక్ నిర్వహణ హక్కులు దక్కితే ఎన్నో లాభాలు ఉండనున్నాయి. ఆర్థికవ్యవస్థ పురోగమిస్తుంది. ఇంకా చెప్పాలంటే దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగవకాశాలు లభిస్తాయి' అని మంత్రిత్వ శాఖ తెలిపింది. క్రికెట్ వరల్డ్ కప్‌తో పాటు ఆసియా క్రీడలను విజయవంతంగా నిర్వహించిన భారత్ ఇప్పటివరకూ ఒక్కసారి కూడా ఒలింపిక్స్ పోటీలకు ఆతిథ్యమివ్వలేదు. అందుకని ప్రధాని నరేంద్ర మోడీ 'మేము ఒలింపిక్స్ నిర్వహిస్తాం' అని 2023లోనే అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీకి విన్నవించారు.

రేసులో పలు దేశాలు

2036 ఒలింపిక్స్ బరిలో భారత్ సహా పలు దేశాలు రేసులో ఉన్నాయి. 2028 ఒలింపిక్స్ లాస్ ఏంజెల్స్‌లో జరుగనుండగా.. అనంతరం ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ వేదికగా 2032లో విశ్వ క్రీడా సంబరం మొదలవ్వనుంది. ఇక 2036 ఒలింపిక్స్ నిర్వహణ హక్కులు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. అయితే.. ఇప్పటికే పదుల సంఖ్యలో దేశాలు ఆతిథ్యానికి సిద్ధంగా ఉన్నామంటూ లేఖలు రాశాయని ఐఓసి అధ్యక్షుడు థామస్ బాచ్ వెల్లడించాడు.

కర్నూలు కలెక్టర్ ముట్టడినుద్దేశించి మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

విద్యారంగ సమస్యలపై నిలదీత

- కర్నూలు, నంద్యాల కలెక్టరేట్ల ముట్టడి
- బకాయిలను వెంటనే విడుదల చేయాలి : ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు కెవిఆర్ జూనియర్ కళాశాలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని, పెండింగులో ఉన్న విద్యా, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల కలెక్టరేట్లను విద్యార్థులు ముట్టడించారు. కర్నూలు కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు నిలువరించారు. దీంతో పోలీసులకు ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. డిఆర్ఒకు పోలీసులు సమాచారమివ్వడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు నుంచి ఆమె వినతిపత్రాన్ని తీసుకున్నారు. సమస్యలన్నింటినీ కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్, కర్నూలు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా మాట్లాడుతూ.. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంబంధించి మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారని, ఆ నిధులు ఎక్కడ విడుదల చేశారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్న పెండింగులో ఉన్న రూ. 3,480 కోట్ల విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయలేదన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పు తెచ్చి ఫీజులు కట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ.మూడు వేలకు పెంచాలని, తుగ్గలి దేవనకొండ మండల కేంద్రాల్లో ఎపి మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, తల్లికి వందనం కింద ఇస్తామన్న రూ.15వేలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో నూనెపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడించి ఆందోళన చేపట్టారు. డిఆర్ఒకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజు, ఎంఆర్‌నాయక్ వినతిపత్రం అందజేశారు.

'ఉక్కు' కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1363వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి నాయకులు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతామని చెబుతూనే కార్మికులకు జీతాలు ఇవ్వకుండా అర్ధాకలికి గురి చేయడం దారుణమన్నారు. అక్టోబర్ జీతాలు ఇప్పటి వరకూ చెల్లించలేదని తెలిపారు. నవంబర్ పే స్లిప్పులు వచ్చినప్పటికీ కార్మికుల అకౌంట్లలో జీతాలు మాత్రం పడలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు నాలుగైదు నెలల నుంచి జీతాలు లేక అల్లాడుతున్నారని తెలిపారు. ఉక్కు యాజమాన్యం వెంటనే సమస్యను పరిష్కరించి కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఉక్కు ప్రయివేటీకరణ కుట్రల్లో భాగంగానే ఉద్యోగులను, కార్మికులను కేంద్రంలోని మోడీ సర్కారు ఇలా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కుల వివక్షపోతేనే భారత్ శక్తివంతం

- తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం : రాహుల్ గాంధీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కులగణన సదస్సులో మాట్లాడుతున్న రాహుల్‌గాంధీ

దేశంలో కుల వివక్షతను నిర్మూలిస్తేనే ఆర్థికంగా భారతదేశం శక్తివంతమవుతుందని ఎఐసిసి అగ్రనేత, పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక ఎదుగుదలకు అంటరానితనమే పెద్ద ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కులగణన సదస్సులో రాహుల్‌గాంధీ మాట్లాడారు. అన్ని వ్యవస్థల్లోనూ కులవ్యవస్థ పాతుకుపోయిందనీ, దానికి న్యాయ, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు కూడా అతీతం కాదని స్పష్టం చేశారు. ఈ నిజాలు ప్రధాని మోడీకి తెలిసినా బయటకు రానివ్వకుండా దాచిపెడుతున్నారని విమర్శించారు. అసమానతల భారతంలో ప్రజలు ఎలా సంతోషంగా ఉంటారని ప్రశ్నించారు. కులగణనతో ఎవరి వద్ద ఎంత ఆస్తి ఉందో తెలుతుందనీ, ఆ సంపద అందరికీ సమానంగా పంపిణీ జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న కులగణన కార్యక్రమం దేశానికి రోల్ మోడల్‌గా కాబోతున్నదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయస్థాయిలో కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. అంతకు ముందు మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. 250 మంది ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 'నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా?' అని ప్రశ్నించారు. కులగణన ద్వారా దళితులు, ఒబిసిలు, ఆదివాసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందన్నారు. ఇది కులగణన కాదనీ, ప్రభుత్వాలు ఏ విధంగా ముందుకుపోవాలో మార్గనిర్దేశం చేస్తాయన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, మేధావులు, ప్రజాసంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇది కూటమి ప్రభుత్వమిచ్చిన 'కరెంట్ షాక్'

- 'ట్రూఅప్' భారాన్ని ఖండించిన పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల విషయంలో గత ప్రభుత్వం చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సిందిపోయి, కూటమి ప్రభుత్వం ఆ పాప పరిహారాన్ని ప్రజల నెత్తిన మోపుతోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రూ.18 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీలు వినియోగదారుల నెత్తిన వేయడం కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న భారీ 'కరెంట్ షాక్' అని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు ప్రజలను ఎలా బాధ్యులను చేస్తారని ప్రశ్నించారు. ఐదేళ్లలో వైసిపి రూ.35 వేల కోట్లు భారం వేస్తే, ఐదు నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.18 వేల కోట్ల భారం వేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి సర్దుబాటు ఛార్జీల భారం వినియోగదారులపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా గురువారం నుంచి మూడు రోజులపాటు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు చెప్పారు.

సర్దుపోటు : కె రామకృష్ణ

రెండేళ్ల కాలానికి సంబంధించి విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.17 వేల కోట్లు భారం వేయడం దుర్మార్గమైన చర్యగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. 2022-23 ఏడాదికి సర్దుబాటు ఛార్జీలు రూ.6,072 కోట్లు వసూలు అమల్లోకి రాకుండానే 2023-24 ఏడాదికి మరో రూ.11 వేలకోట్లు సర్దుబాటు భారం మోపడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల భారం వేయబోమన్న హామీని కూటమి ప్రభుత్వం విస్మరించి వ్యవహరిస్తోందన్నారు. ఈ భారాలను ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ నెల 7న విద్యుత్ ఛార్జీల పెంపుపై వామపక్ష పార్టీల సమావేశంలో తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఉద్యమం ఉంటుందన్నారు.

बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

జోనల్ ఆఫీసు, విజయవాడ, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డోర్ నం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఎపి-520 007, టెలి : 0866-2431225.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన (అనుబంధం-4ఎ)

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాకట్టు/చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనపరచుకోబడినది. దానిని పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు బాకియున్న మిగతా బకాయిని రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" షరతుపై 26.11.2024న విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు తెలిసిన రుణభారాలు, స్వాధీనతా విదానం, రిజర్వు ధర మరియు ధరావత్తు వివరాలు ఇందు దిగువ ఇవ్వబ డినవి.

బ్రాంచి & సంప్రదించాల్సిన వివరాలు : గుంటూరు, ఫోన్ : 8555072007/9704691763.

క్ర. సం.	రుణగ్రహీతలు, హామీదారులు & సంబందిత బ్రాంచి పేరు	బకాయి మొత్తాలు	ఆస్తి వివరాలు
1.	1) శ్రీ అన్న రామచంద్ర రావు (రుణగ్రహీత, మరణించారు) చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522 003. 2) శ్రీమతి అన్న అనురాధ (రుణగ్రహీత), చిరునామా: ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ దగ్గర, గుంటూరు-522 003. 3) శ్రీ అన్న నితీష్ కుమార్ (చట్టబద్ధ వారసులు) చిరునామా : ఇ.నం.22-5-167, మేదర్ బజార్, లాలాపేట, లాలాపేట పోలీస్ స్టేషన్ ... [illegible]	30.09.2024 నాటికి బకాయి మొత్తాలు రూ. 39,27,281/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల ఇరువై ఏడు వేల రెండు వందల ఎనభై ఒకటి మాత్రమే) ప్లస్ 30.09.2023 ... [illegible]	గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేర్చిన గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా, గుంటూరు, అరుండల్‌పేట్, మున్సిపల్ పాత వార్డు నం.3, బ్లాక్ నం.9, టి.ఎస్.నం.491, 1వలైన్ 2/3 లైన్లు, డోర్ నం.6-1-45 వద్ద నివాస ఇల్లు, టౌన్‌సర్వేచేసిన అరుండల్‌పేట్ 1, 2/3 లైన్ లొకాలిటికు చెందిన మున్సిపల్ పాత వార్డు నం.3, బ్లాక్ నం.9, టి.ఎస్.నం.491, విస్తీర్ణం 165.5/9చ.గ.ల ఆస్తితో మున్సిపల్ అసెస్మెంట్ నం.11840, డోర్ నం.6-1-45, పాత అసెస్మెంట్ నం. 11840/డి.ఎస్. కొత్త అసెస్మెంట్ నం.44334తో ఉత్తరంవైపునకుగాను 65.5/9 చ.గ.ల ఆస్తి. సరిహద్దులు : ఉత్తరం వైపు : 2వ లైన్ అరుండల్‌పేట్ : 10'-0", ... [illegible]

స్వాధీనత స్వభావం / స్వాధీనతా విధానం : భౌతికం

రిజర్వు ధర : రూ. 50,13,600/- ... [illegible]

[illegible]

రిజర్వు ధర : రూ. 1,02,34,400/- [illegible]
రిజర్వు ధర : రూ. 43,85,600/- [illegible]
రిజర్వు ధర : రూ. 1,02,56,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 32,00,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 56,85,650/- [illegible]
రిజర్వు ధర : రూ. 11,28,100/- [illegible]
రిజర్వు ధర : రూ. 10,19,870/- [illegible]
రిజర్వు ధర : రూ. 1,93,29,430/- [illegible]
రిజర్వు ధర : రూ. 70,04,340/- [illegible]
రిజర్వు ధర : రూ. 51,50,150/- [illegible]
రిజర్వు ధర : రూ. 1,23,67,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 8,50,00,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 99,44,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 80,58,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 1,12,50,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 98,01,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 1,29,24,259/- [illegible]
రిజర్వు ధర : రూ. 20,08,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 53,04,000/- [illegible]
రిజర్వు ధర : రూ. 14,90,000/- [illegible]

శాఖ మరియు సంప్రదింపు వివరాలు : విజయనగరం 7382282362

17	1. శ్రీ బొంతలకోటి పూర్ణ చంద్రరావు, డో.నం.7-69/1, శ్రీనివాస కాలనీ, శృంగవరపుకోట, విజయనగరం-535145. 2. శ్రీమతి నౌదసరి లావణ్య, డో.నం.7-69/1, శ్రీనివాస కాలనీ, శృంగవరపు కోట, విజయనగరం-535145. 3. శ్రీ చిప్పాడ గంగరాజు, డో.నం.6-52, చిప్పాడ వీధి, వీరభద్రపురం, ములగపాకవానిపాలెం, విజయనగరం-535 183.	27.06.2023న బకాయి మొత్తం : రూ. 29,73,290.53/- (ఇరవై తొమ్మిది లక్షల డెభై మూడు వేల రెండు వందల తొంభై రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) ప్లస్ వర్తించే రేటు ప్రకారం వర్తించని వడ్డీ తదుపరి వడ్డీ.	ఎస్ఆర్ఓ శృంగవరపు కోట మరియు విజయనగరం జిల్లా, శృంగవరపు కోట గ్రామం మరియు మండలం, కరెంటు మీటర్ నం.5432, మూల్యాంకనం నం.4929, డో.నం.11-13/2, బ్లాక్ నం.1, ఎస్వై.నం.450 ద్వారా కవర్‌చేయబడిన స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 311.66 చ.గ.లు. లేదా 261.79 చ.మీ.లు.తో ఆర్‌సిసి భవనం గ్రౌండ్ ఫ్లోర్‌తో మొత్తం ప్లింత్ ఏరియా 988 చ.అ.లు. క్రింది విధమైన హద్దులు : తూర్పు : గెడ్డం పార్వతికి చెందిన ఇల్లు, పడమర : పంచాయతీ సిసి రోడ్డు, దక్షిణం : పంచాయతీ సిసి రోడ్డు, ఉత్తరం : ప్రహరి గోడ.

స్వాధీనత స్వభావం / స్వాధీనతా విధానం : భౌతికం

రిజర్వు ధర : రూ. 42,85,657/- (నలభై రెండు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే)
బయానా మొత్తం (ఇఎమ్‌డి) : రూ. 4,28,566/- (నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపు మొత్తం : రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది : 26.11.2024, మ.1 గం. నుండి సా.5.00 గం. మధ్య చివరి 5 నిమిషాలలోపు బిడ్ ఉంచబడినట్లయితే 5 నిమిషాల పాటు ఆటో పొడిగింపుతో

ఆస్తుల తనిఖీ : 11.11.2024 నుండి 18.11.2024, ఉ.10.00 గం. నుండి సా.05.00 గం.

బిడ్ దరఖాస్తు / కెవైసి డాక్యుమెంట్లు/ఇఎమ్‌డి ప్రూఫ్ మొదలైనవాటి సమర్పణ కొరకు చివరి తేది : ఎబ్కరె నిబంధనల ప్రకారం

ఇ-మెయిల్ : సపోర్టు కొరకు : support.ebkray@psballiance.com
ఫోన్ నం. : 8291220220

అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి లింకుని చూడగలరు. బ్యాంక్ వెబ్‌సైట్ Https://www.bankofmaharashtra.in/propsale.asp' లో అందించబడిన మరియు అబ్కారె పోర్టల్ (https://ebkray.in/eauction-psb) వద్ద కూడా.

తేది : 05.11.2024
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, జోనల్ కార్యాలయం, విజయవాడ

కలెక్టర్‌తో హామీ ఇప్పించాలని నాయకులను ప్రశ్నిస్తున్న స్థానికులు

యురేనియం తవ్వకాలపై ప్రజలను మభ్యపెడుతున్న టిడిపి నాయకులు

- కలెక్టర్‌తో మాట్లాడించాలని స్థానికుల డిమాండ్

ప్రజాశక్తి- దేవనకొండ

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో యురేనియం తవ్వకాలు జరగడం లేదని ప్రజలు మభ్యపెట్టడానికి టిడిపి నాయకులు ప్రయత్నించారు. ఎవరికైనా సందేహాలుంటే ఒక్కో గ్రామానికి ఇద్దరు చొప్పున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వద్దకు తీసుకెళ్లి వారితో మాట్లాడిస్తామని టిడిపి జిల్లా అధ్యక్షులు పి. తిక్కారెడ్డి,పత్తికొండ, కోడుమూరు ఎమ్మెల్యేలు కెఇ.శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, టిడిపి ఆలూరు, కోడుమూరు ఇన్‌ఛార్జీలు వీరభద్రగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్లు వెంకప్ప నమ్మబలికారు. అయితే దీనిపై కోటకండ, కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. యురేనియం తవ్వకాలపై జిల్లా కలెక్టర్ వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తవ్వకాలు జరుపుతారనే భయం తమకుందని, తవ్వకాలు నిలిపివేస్తున్నట్లు స్పష్టత ఇవ్వాలని కోరారు. లేదంటే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కలెక్టర్‌తోనే హామీ ఇప్పిస్తామని చెప్పి అక్కడి నుంచి నాయకులు వెనుదిరిగారు.

నేడు ఎంఎ.గఫూర్, కె.రామకృష్ణ పర్యటన

దేవనకొండ మండలం కప్పట్రాళ్ల రిజర్వు పారెస్టు ఏరియాలో యురేనియం నిక్షేపాల అన్వేషణ నిర్వహించనున్న ప్రదేశాన్ని సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం పర్యటించనున్నారు.

ఉచిత విద్యుత్ 300 యూనిట్లకు పెంచాలి

- కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళిత, గిరిజనులకు అందిస్తున్న జగ్జీవన్ ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా యూనిట్ల పరిమితిని 200 నుంచి 300లకు పెంచాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) కోరింది. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, నాయకులు మన్నం రాజారావు సచివాలయంలో మంగళవారం కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నియోజకవర్గం పరిధిలోని బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ పథకం అమలు కావడం లేదని తెలిపారు. ఇక్కడి దళిత, గిరిజనులు 150 యూనిట్ల లోపు విద్యుత్‌ను వాడుకున్నా బిల్లు చెల్లించాల్సిందేనని సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. చెల్లించని వారికి మీటర్లు తొలగిస్తామని హెచ్చరించడంతో వీరంతా భయపడి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

ఈ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారుల ఆదేశాలనే తాము అమలు చేస్తున్నట్లు సమాధానమిచ్చారని ఈ సందర్భంగా మాల్యాద్రి అన్నారు. బుట్టాయగూడెం, రెడ్డిగణపవరం తదితర గ్రామాల్లో లబ్ధిదారులతో తాను ప్రత్యేక్షంగా మాట్లాడినట్లు తెలిపారు. 150 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వారిని కూడా బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేసి బలవంతంగా వసూలు చేస్తున్నట్లు, చెల్లించని వారి విద్యుత్ మీటర్లను తొలగించినట్లు లబ్ధిదారులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి దళిత, గిరిజనులకు తగిన న్యాయం చేయాలని, లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న స్థానిక అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్పెషల్ సిఎస్‌ను కోరారు.

ప్రభుత్వ న్యాయవాదుల నియామకం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ కేసుల్ని హైకోర్టులో వాదించే నిమిత్తం ఒక ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది, ఇద్దరు ప్రభుత్వ న్యాయవాదులు, 11 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లను మంగళవారం నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. న్యాయశాఖ కార్యదర్శి వి సునీత పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. దొడ్డల యతీంద్ర దేవ్ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా కొచ్చర్లకోట రామలింగేశ్వరరావు, ఆర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రభుత్వ ప్లీడర్లుగా నియమితులయ్యారు. ఆకుమర్తి పుష్పలీల, రెడ్డి మైత్రేయి, కె శివ జ్యోతి, పంచాడి అఖిల నాయుడు, యర్రంశెట్టి హరి స్వప్న, రత్న ముదావతు, ఉయ్యూరు రామ్ మనోహర్, తాడిశెట్టి వెంకట ఆనందరావు, సోమరాజు పట్టిం, పత్సవ లలితాదిత్య, చక్కిలం స్వప్నప్రియ ప్రభుత్వ సహాయ న్యాయవాదులుగా నియమితులయ్యారు.

పిన్నెల్లి బెయిల్ షరతులు సడలింపు

ప్రజాశక్తి-అమరావతి

ఎన్నికలప్పుడు వైసిపి నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై నమోదైన కేసులో బెయిల్ మంజూరు సమయంలో కోర్టు విధించిన షరతులను మంగళవారం హైకోర్టు సడలించింది. వారంలో ఒకరోజు కేసు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలన్న షరతును సడలించింది. దర్యాప్తు అధికారి కోరినప్పుడు హాజరుకావాలని పిన్నెల్లిని ఆదేశించింది. సరెండర్ చేసిన పాస్ పోర్టును తిరిగి పిటిషనర్ పిన్నెల్లికి అప్పగించాలని కింది కోర్టు మేజిస్ట్రేట్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. మేజిస్ట్రేట్ కోరినప్పుడు పాస్ పోర్టును తిరిగి డిపాజిట్ చేస్తామని పిన్నెల్లి హామీ ఇవ్వాలంది. రూ.10 వేల వ్యక్తిగత పూచికత్తు సమర్పించాలని కూడా ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. మే 13న పోలింగ్ కేంద్రంలో ఇవిఎం, వివి ప్యాట్లను పిన్నెల్లి ధ్వంసం చేస్తుంటే అడ్డుకోబోయిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి, నాగశిరోమణి అనే మహిళ పట్ల అనుచితంగా ధూషించారంటూ రెంటచింతల పోలీసులు పిన్నెల్లి ఇతరులపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. అదేవిధంగా పిన్నెల్లి కారంపూడిలో దాడులకు పాల్పడుతుంటే అడ్డుకున్న సిఐ నారాయణ స్వామిపై దాడి చేశారనే కేసు కూడా ఉంది. ఈ కేసుల్లో హైకోర్టు గతంలో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కుమారుడు చదువుకొనేందుకు సింగపూర్ వెళ్తున్నందున షరతులు సడలించాలని, పాస్‌పోర్టు ఇప్పించాలని పిన్నెల్లి దాఖలు చేసిన కేసుల్లో హైకోర్టు పైవిధంగా తీర్పు చెప్పింది.

దాడిశెట్టి రాజాకు ఎదురుదెబ్బ

- ముందస్తు బెయిల్‌కు నిరాకరణ

ప్రజాశక్తి-అమరావతి

వైసిపి తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రామలింగేశ్వరరావు (రాజా)కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రజ్యోతి విలేకరు సత్యనారాయణ హత్య కేసులో ముందస్తు బెయిల్ మంజూరుకు నిరాకరించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, తుని మండలం, ఎస్ అన్నవరం వద్ద 2019లో విలేకరు సత్యనారాయణ హత్యకు గురయ్యారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి వైసిపి తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా సహా ఆరుగురిని పోలీసులు నిందితులుగా చేర్చుతూ కేసు నమోదు చేశారు. పోలీసులు చార్జిషీట్ కూడా దాఖలు చేశారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తమ వాదనలు కూడా వినాలంటూ మృతుడి సోదరుడు గోపాలకృష్ణ ఇంప్లీడ్ పిటిషన్ వేశారు. దీనిపై వాదనలు ముగియడంతో మంగళవారం ముందస్తు బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువడింది.

సంపాదకీయం

భారాల మోత!

ప్రజల నెత్తిన మరో రూ.12 వేల కోట్ల ట్రూ అప్ చార్జీల భారం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించటం దారుణం. ఇంధన ఛార్జీల సర్దుబాటు పేరుతో ఇప్పటికే రూ.6 వేల కోట్ల భారం వేసిన కూటమి సర్కారు ఆ పిడుగు తలపై ఉండగానే, మరొకసారి అంతకు రెట్టింపు విద్యుత్ భారంతో ఉరుముతోంది. ఈ రెండు భారాలూ ఏకమైతే, విద్యుత్ వినియోగదారులపై అసలు కన్నా అదనపు భారమే ఎక్కువై, నెలవారీ బిల్లులు తడిసి మోపెడవుతాయి. అటు కేంద్ర ప్రభుత్వపు పెట్రో భారాలతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుండగా, దీనికి ఇప్పుడు కరెంటు భారాలు కూడా తోడవుతాయి. ద్రవ్యోల్బణం ధాటికి విలవిల్లాడుతున్న సామాన్యుల బతుకులపై అర్థంపర్థం లేని సర్దుపోటు ఛార్జీలు బనాయించటం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టే అవుతుంది! తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి విద్యుత్ భారం కూడా వేయబోమని ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన మాటలకు భిన్నంగా ఇప్పుడు జరుగుతోంది. విద్యుత్ భారాలను పెంచటం అంటే- ప్రజల దైనందిన జీవన స్థితిగతులను మరింత దుర్భరం చేయటమేనన్న ఇంగితాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తెరగాలి.

గతంలో ఎప్పుడో వాడిన విద్యుత్‌కు సర్దుబాటు ఛార్జీలు అంటూ ఆ తరువాతి కాలంలో అదనపు వసూళ్లకు పాల్పడడం ఒక అడ్డగోలు విధానం. పంపిణీ సంస్థలు పదే పదే ఇదే విధంగా అనంతర భారాలను వినియోగదారుల మీద రుద్దుతున్నాయి. గత నెలలోనే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) రూ.6072 కోట్ల సర్దుబాటు మొత్తాన్ని వినియోగదారుల నుంచి వసూలు చేయటానికి పంపిణీ సంస్థలకు అనుమతినిచ్చింది. ఈ భారం డిసెంబరులో వచ్చే నవంబరు నెల కరెంటు బిల్లుల్లో పడనుంది. ఇదిలా ఉండగానే- విద్యుత్ పంపిణీ సంస్థలు 2023 - 24 సంవత్సరానికి విద్యుత్, ఇంధన కొనుగోలు ఖర్చులో సర్దుబాటు కోసమని చెబుతూ, రూ.11,826 కోట్ల భారాన్ని ప్రతిపాదించాయి. ఇందులో రూ.3500 కోట్ల మొత్తాన్ని డిస్కంలు ఇప్పటికే వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీల పేరిట వసూలు చేశాయి. మిగతా సొమ్మును వసూలు చేయటానికి తాజాగా ఇఆర్‌సి అనుమతిని కోరాయి. ఆమోదం లభిస్తే జనవరిలోనో, ఆ తరువాతనో వచ్చే బిల్లుల్లో ఈ అదనపు భారం పడుతుంది. దీనివల్ల యూనిట్ కనీస ధర వచ్చే కొత్త బిల్లుల్లో రూ.3ల వరకూ మోగుతోంది.

డిస్కంలకు పంపిణీ, ఇతర రూపాల్లో ఇంత మేర నష్టాలు ఎందుకు వస్తున్నాయి? ప్రభుత్వ విద్యుత్ ఉత్పాదక సంస్థల నుంచి కాక ప్రయివేటుగా కొనటం వల్లనే ఇంతింత వ్యత్యాసాలు వస్తున్నాయా? వినియోగ కాలానికి, మదింపు సమయానికి మధ్య అంచనాల్లో, ధరల్లో భారీ తేడా ఎందుకు ఉత్పన్నమవుతోంది? ఇత్యాది సందేహాలన్నింటికీ సమాధానాలు రావాల్సి ఉంది. కానీ, డిస్కంలు భారాలను వల్లించి, వడ్డించటం తప్ప కారణాల విశ్లేషణ జోలికి పోవటం లేదు. ప్రజల మీద ఎడాపెడా భారాలు వేస్తున్నప్పుడు దానికి గల నిర్దిష్ట పరిస్థితులేమిటో కూడా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రయివేటు కంపెనీల లాభాల కోసమే ఇదంతా జరుగుతుందా? అన్నది తేల్చాలి. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేసి, వాటి నుంచి విద్యుత్ కొనుగోలు చేయటం ద్వారా ప్రయివేటు కంపెనీలకు ముకుతాడు వేయాలి. అలాంటి ఆచరణకు ఎప్పుడో తిలోదకాలు ఇచ్చిన పాలకులు మార్కెట్టు ఇష్టారీతికి వినియోగదారులకు బలి చేయటం దారుణం. తప్పుడు విధానాలు, అవినీతి, అధిక భారాలను మోపే ఒప్పందాలూ, ఓపెన్ మార్కెట్లో విద్యుత్ కొనుగోళ్లూ ... ప్రజలపై పెను భారాలుగా పరిణమిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో సమీక్షించి, విధానపరమైన లోపాలను చక్కదిద్దాలి. పంపిణీలో జరుగుతున్న అన్ని రకాల లోపాలనూ అదుపుచేయాలి. ఈలోగా డిస్కంలు కోరీకోరగానే అదనపు భారాలను ప్రజల మీదికి బదలాయించకుండా ప్రభుత్వమే భరించాలి. 'తాత కతికిన దానిని మనవడి వద్ద పితికే' మోసకారి ట్రూఅప్ ఛార్జీల విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలి. నెల వ్యవధిలోనే జనం నెత్తి మీద వేయటానికి సిద్ధం చేసిన రూ.18 వేల కోట్ల భారాన్ని ఉపసంహరించుకోవాలి. నిజ వేతనాలు తగ్గిపోయి, నిత్యావసరాల ధరలు పెచ్చు పెరిగిపోయి, నానా ఇబ్బందులూ పడుతున్న ప్రజానీకంపై పెనుభారాలు మోపటం సమంజసం కాదు. ఈ భారాలన్నీ గత ప్రభుత్వపు వైఫల్యాలేనంటూ సమర్థించుకోవటం కూడా జన సమ్మతం కాదు.

మహనీయుల మాట

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇప్పుడు మనం ఎదుర్కొంటున్నది కేవలం ప్రపంచ ఆర్థిక సంక్షోభం, దాని పర్యవసానంగా వచ్చే సామాజిక పరిణామాలు మాత్రమే కాదు. భయంకరమైన ఆకలి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాం.

- డా॥ హన్నా మిడిల్‌టన్,
ఆస్ట్రేలియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి.

మహిళల రక్షణకు విస్తృత చర్యలు అవసరం

విశ్లేషణ

డి. రమాదేవి

దేశంతో పాటు మన రాష్ట్రంలో కూడా మహిళలపై, పిల్లలపై అత్యాచారాలు దారుణంగా, జుగుప్సాకరంగా పెరుగుతున్నాయి. వేధింపులు, హత్యలు కూడా అంతకంతకూ ఎక్కువవుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి నవంబర్ 1వ తేదీన మాట్లాడుతూ మహిళల మాన ప్రాణాలకు, రక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళల జోలికొస్తే తొక్క తీసి నార తీస్తామన్నారు. సోషల్ మీడియాలో మహిళలను ట్రోల్ చేసిన వారిని సహించబోమని, చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

మూడు సంవత్సరాల పసిపాపను సొంత మేనమామ తిరుపతి జిల్లాలో అత్యాచారం చేసి అమానుషంగా చంపి పాతి పెట్టిన ఉదంతం తాజాగా పత్రికలలో రిపోర్టు అయింది. ఓ పది రోజుల క్రితం బద్వేలులో ప్రేమ పేరుతో ఇంటర్ చదువుతున్న అమ్మాయిపై పెట్రోల్ పోసి కాల్చి చంపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ ఆ కేసును మరో కేసును కలిపి ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారణకు ఆదేశించామని, ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తామని ప్రకటించారు. కొత్త ప్రభుత్వం రాగానే ఈపురుపాలెంలో బహిర్భూమికి వెళ్ళిన అమ్మాయి హత్య చేయబడింది. హోమ్ మంత్రి స్పందిస్తూ నేరస్తులకు షాక్ ట్రీట్మెంట్ ఇస్తామన్నారు. కానీ జరుగుతున్నదేమిటి?

ఆందోళన కల్గిస్తున్న దుర్మార్గాలు ...

ఆకివీడులో (19.8.23న) మద్యం మత్తులో భార్యను నడిబజారులో నరికాడు ఓ తాగుబోతు.

కర్నూలు జిల్లా తుగ్గిలి మండలం ఎద్దుల దొడ్డిలో దళిత మహిళపై అత్యాచారం చేసి సెల్ ఫోన్‌తో చిత్రీకరించారు. పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి, అరెస్టు చేయడంలో తీవ్ర జాప్యం జరిగింది. దర్శి మండలంలో కులాంతర వివాహం చేసుకున్నారని అతని సోదరిపై దాడి చేశారు.

బాపట్ల జిల్లాలో 15 సంవత్సరాల అమర్నాథ్‌ను తగులబెట్టారు. వెల్లటూరులో ఆరు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేశారు. చేబ్రోలు మండలం రెడ్డి పాలెం గ్రామంలో దళిత బాలిక హత్యాచారానికి గురైంది. విజయ నగరం జిల్లా రామచంద్రపురం మండలం జీలుగవలసలో ఉయ్యాలలో నిద్రిస్తున్న పాపను సొంత తాత మద్యం మత్తులో లైంగికంగా గాయపరిచాడు.

నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో ముగ్గురు మైనర్ పిల్లలు తొమ్మిది సంవత్సరాల బాలికపై అత్యాచారం, హత్య చేసి పెద్దలతో కలిసి శవాన్ని మాయం చేశారు. రాంబిల్లి మండలంలో ఓ వ్యక్తి తొమ్మిదవ తరగతి అమ్మాయిని ప్రేమించానంటూ ఇంట్లోనే చంపాడు. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకున్నాడు.

ప్రకాశం జిల్లా ముండ్లమూరులో ప్రేమ పేరుతో బాలికను గర్భవతిని చేశాడొకడు. పల్నాడు జిల్లా రామాంజనేయ పురంలో గిరిజన బాలకపై ఎదురింటి వ్యక్తి లైంగిక దాడి చేశాడు.ఏలూరులో దయానంద సరస్వతి హాస్టల్‌లో వార్డెన్ భర్త, స్కూల్ టీచర్ ఆడపిల్లలపై అత్యాచారాలు, వేధింపులకు పాల్పడడం, ఆశ్రమాలు అక్రమాలకు అడ్డాగా ఆడపిల్లల భక్షణ నిలయాలుగా మారడం శోచనీయం.

ప్రజా నాయకుల తీరు...

మహిళలపై జరిగిన అత్యాచారాలు, దాడుల్లో 151 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు నేరస్తులుగా ఉన్నారని పరిశీలనలో తేల్చారు. ఇందులో 16 మందిపై అత్యాచార కేసులున్నాయి. పశ్చిమ బెంగాల్ 25 మందితో మొదటి స్థానంలో ఉండగా మన రాష్ట్రం 21 మందితో రెండవ స్థానంలో ఉంది. ఇలాంటి కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించాలి. వారికి ఎన్నికలలో టిక్కెట్లు ఇవ్వకూడదు. కానీ వారిని రక్షించడానికి పూనుకుంటున్న ఏలికలు ఇవాళ మన నెత్తి మీద ఉన్నారు.

కోర్టుల తీరు...

కిశోర బాలికలు తమ లైంగిక వాంఛలను నిరోధించుకోవాలని ఇటీవల కలకత్తా హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పు పట్టింది.

• మహిళలపై, పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి అవసరమైన చర్యలు గుర్తించడానికి న్యాయ నిపుణులతో, సామాజికవేత్తలతో కమిషన్ ఏర్పాటు చేయాలి.
• అందరితో చర్చించి కార్యాచరణను రూపొందించాలి.
• లైంగిక వేధింపుల కేసులన్నిటి త్వరిత విచారణకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ ఉండాలి.
• శిక్షలు పడేవిధంగా విచారణ సక్రమంగా జరిగేందుకు పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను బాధ్యులను చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై కేసులు పెట్టాలి (ఉదాహరణకు-ఏలూరు, తిరువూరు, కర్నూలు).



శరీరాన్ని తాకినా అది వేధింపులు కిందికి రాదని బాంబేలో ఓ మహిళా న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మనీషా వాల్మీకి కేసులో, భన్వారీదేవి కేసులో కులం పేరుతో దోషులను తప్పించిన విషయం తెలిసిందే.

లైంగిక దృష్టితో చిత్రీకరించడం...

యూట్యూబర్ ప్రణీత్ హన్మంతు తండ్రి బిడ్డల గురించి కూడా కాముకత్వంతో వ్యాఖ్యానించడం, దానిపై సినీ నటుడు సాయి ధర్మతేజ్ ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది.

మన రాష్ట్రంలో ఎండొమెంట్ మహిళా అధికారి పైన, ముంబయి సినీ నటి పైన, మహిళా మంత్రులు, చివరకు ముఖ్యమంత్రుల భార్యలను సైతం విచ్చలవిడిగా వ్యాఖ్యానించడమే కాదు రోజుల తరబడి టీవీ చర్చలు చేయడం హద్దులు మీరతున్న సోషల్ మీడియా వేధింపులకు దర్పణం పడ్తున్నాయి. అంతేకాదు. స్త్రీలు కాముకులంటూ వారి శీల పరిరక్షణ తమ హక్కుగా భావించే పురుషాధిక్యత సనాతన ధర్మంలో భాగమే!

సాంప్రదాయ భావజాలాన్ని పెంచి పోషించడం వల్ల మహిళలకు మరిన్ని ప్రమాదాలు ఎదురవుతున్నాయి. యాపిల్, జి.ఎస్.టి లాంటి సినిమాలు, పోర్న్ వీడియోలు యువతను హింసాత్మకంగా అమానవీయంగా తయారు చేస్తున్నాయి. మద్యం, మత్తు మందులతో కుటుంబ సభ్యులు కూడా పశువులుగా మారుతున్నారు.

పెరుగుతున్న నేరాలు...

మన రాష్ట్రంలో ఏడాదికేడాది మహిళలపై, పిల్లలపై ఆందోళనకరంగా నేరాలు పెరుగుతున్నాయి. అన్ని రకాల నేరాల్లో మన రాష్ట్రం పదకొండవ స్థానంలో ఉంటే మహిళలపై నేరాల్లో 2022లో ఆరవ స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ 65,743 కేసులతో అగ్రగామిగా ఉండటం బిజెపి మార్కు పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది.

ప్రతి రోజూ రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు సంబంధించి సగటున 70 కేసులు నమోదయ్యాయి. ఆ సంఖ్య ఏటికేడాది పెరుగుతూ వస్తున్నది. 99 శాతం అత్యాచార కేసులు నమోదు కావడం లేదని 2015-16 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే పేర్కొంది. మన రాష్ట్రంలో 2020లో 17,089, 2021లో 17,752 కేసులు నమోదు కాగా 2022లో 25,503 కేసులు నమోదు అయ్యాయి.

కిడ్నాప్ కేసులు 835 నుండి 905కి పెరిగాయి. పిల్లలపైన అత్యాచారాల కేసులు 2,172కు, మహిళలపై అత్యాచారాలు 621కు పెరిగాయి. మహిళలపై హింసకు సంబంధించిన కేసులు పెరిగినట్లు, 2021తో పోల్చినప్పుడు 2022లో 43 శాతం పెరిగినట్లు ఎన్‌సిఆర్‌బి ప్రకటించింది.

ఇందులో 31.4 శాతం కుటుంబ హింసకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. 5884 కేసులు లైంగిక వేధింపులకు సంబంధించినవి. వరకట్న హత్యలు, అత్యాచారాలు, ఆత్మహత్యకు ప్రేరేపించడం, పిల్లలపై వేధింపులు, భర్తల క్రూరత్వం, లైంగిక వేధింపులు వీటిలో ప్రధానమైనవి.

ఇంత ఘోరంగా నేరాలు పెరుగుతుంటే నేతలు మాటలకే పరిమితం అవుతున్నారు.

ఆచరణ ఏది?

ఈ కేసులను త్వరితగతిన విచారించి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రజల ఆకాంక్ష. ఆవేదన. కానీ శిక్షలు పడుతున్న కేసులు నామమాత్రమే! నూటికి 5.6 శాతం కేసుల్లో మాత్రమే శిక్షలు ఖరారు చేస్తున్నారు. ఇలాంటి దుర్ఘటనలు జరిగి ప్రజలు వీధుల్లోకి వస్తే ఆందోళనను చల్లబరిచేందుకు నష్టపరిహారం ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజల ఆందోళన లేకపోతే ఆ నష్టపరిహారం కూడా లేదు. కేసు విచారణను పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రాజకీయ నాయకులు కలిసి నీరుగార్చడంలో భాగస్వాములు అవుతున్నారు. అత్యధిక కేసుల్లో అలాంటి వారిపై ఏ చర్యా వుండడంలేదు!

ఆడపిల్లలు ఆ దుర్ఘటనను మరిచిపోయి సాధారణ స్థాయికి రావడానికి కుటుంబం నుంచి, సమాజం నుంచి ఎంతో మద్దతు అవసరం. కానీ వారు పెద్దయ్యే వరకు కేసులు నడవడంతో సామాజికంగా వారి మీద ఒత్తిడి పెరుగుతున్నది. ఆడపిల్లను కోర్టుల చుట్టూ తిప్పితే మానసిక స్థైర్యాన్ని కోల్పోతారు. ఇదే అదనుగా వారి మీద ఒత్తిడి తెస్తారు. ఈ సమస్యలపై దృష్టి పెట్టే చిత్తశుద్ధి పాలకులకు లేదు.

ఈ కేసులను త్వరితగతిన విచారించి నేరస్తులను కఠినంగా శిక్షించాలని ప్రజల ఆకాంక్ష. ఆవేదన. కానీ శిక్షలు పడుతున్న కేసులు నామమాత్రమే! నూటికి 5.6 శాతం కేసుల్లో మాత్రమే శిక్షలు ఖరారు చేస్తున్నారు. ఇలాంటి దుర్ఘటనలు జరిగి ప్రజలు వీధుల్లోకి వస్తే ఆందోళనను చల్లబరిచేందుకు నష్టపరిహారం ప్రకటించి చేతులు దులుపుకుంటున్నారు. ప్రజల ఆందోళన లేకపోతే ఆ నష్టపరిహారం కూడా లేదు. కేసు విచారణను పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, రాజకీయ నాయకులు కలిసి నీరుగార్చడంలో భాగస్వాములు అవుతున్నారు. అత్యధిక కేసుల్లో అలాంటి వారిపై ఏ చర్యా వుండడంలేదు!

మహిళలపై నేరాలను అరికట్టడానికి కొన్ని చర్యలు...

చిన్నారులు, మహిళలపై నేరాలను అరికట్టేందుకు అనేక చట్టాలున్నాయి. వర్మ కమిషన్ సూచనలున్నాయి. మహిళా సంఘాలు చర్చించి ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అంశాల్లో కొన్ని.

- మహిళలపై, పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి అవసరమైన చర్యలు గుర్తించడానికి న్యాయ నిపుణులతో, సామాజికవేత్తలతో కమిషన్ ఏర్పాటు చేయాలి.
- అందరితో చర్చించి కార్యాచరణను రూపొందించాలి.
- లైంగిక వేధింపుల కేసులన్నిటి త్వరిత విచారణకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ ఉండాలి.
- శిక్షలు పడేవిధంగా విచారణ సక్రమంగా జరిగేందుకు పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను బాధ్యులను చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులపై కేసులు పెట్టాలి (ఉదాహరణకు-ఏలూరు, తిరువూరు, కర్నూలు).
- సైబర్ క్రైమ్ విభాగాన్ని బలపర్చి మీడియాలో ట్రోలింగ్స్, అశ్లీల కంటెంట్‌ను అరికట్టాలి.
- సమానతను పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి. సిలబస్‌ను రూపొందించాలి.
- అనాథ బాలలు, ఆడపిల్లల హాస్టళ్లలో సదుపాయాలు, రక్షణ చర్యలు మెరుగు పరచాలి.

దేశవ్యాప్తంగా అత్యాచారాలను నిరోధించాలని కోరుతూ సిపిఎం నిర్వహిస్తున్న ప్రచారం...పాలకులను కొంతైనా కదిలిస్తుందని ఆశిద్దాం.

/ వ్యాసకర్త ఐద్వా రాష్ట్ర కార్యదర్శి /

మండుతున్న ధరలు - మొద్దు నిద్దరలో మోడీ సర్కారు

వ్యాఖ్య

ద్రవ్యోల్బణం నియంత్రణ కావాలని ఆర్‌బిఐ చేసే హడావుడి కార్పొరేట్ సంక్షేమం కోసం ఉద్దేశించింది తప్ప ప్రజల ప్రయోజనాలతో ముడిపడింది కాదని తేలింది. ఈ చర్యలు బ్యాంకుల వడ్డీ రేట్లతోనూ ఇతర ఆర్థిక విధాన బేహారులతోనూ ముడిపడి వుండటమే ఇందుకు కారణమవుతుంది. ఎన్నిసార్లు వాగ్దానాలు గుప్పిస్తున్నా-ధరల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వ విధానం ఈ విధంగా పూర్తిగా కుప్పకూలిపోవడం-అనివార్య ఫలితమే. ఎందుకంటే ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే జరుగుతున్నది. వనరులు పెంచుకోవడానికి పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు పెంచుకోవడం వంటి మోసపూరిత పథకాలకు దిగడంతో పాటు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతపైన, విస్తరణపైన దృష్టి పెట్టి వుండాల్సింది. బహిరంగ మార్కెట్‌లో ధరల మంత్రజాలాన్ని అదుపు చేసేందుకు అది విరుగుడుగా పనిచేసి వుండేది.

ఈ ఏడాది సెప్టెంబరులో సగటు ధరల పెరుగుదల తొమ్మిది నెలల్లో లేనట్టుగా 5.5 శాతానికి చేరింది. మరీ ముఖ్యంగా ఆహార వస్తువుల ధరలు 9.2 శాతం దాటాయి. భారతీయుల్లో అత్యధికులు తమ ఆదాయంలో అర్ధ భాగం ఆహారంపైనే ఖర్చు పెడతారు. అందువల్ల ఆహార ద్రవ్యోల్బణం మరీ దారుణంగా దెబ్బతీస్తుంది. ఆహార వస్తువులలోనూ ప్రత్యేకించి కూరగాయల ధరల పెరుగుదల దిగ్భ్రాంతి కలిగించేంత తీవ్రంగా పెరిగింది. ఏడాది కేడాది చూస్తే టమోటాల ధర 42.4 శాతం, ఉల్లిపాయలు 66.2 శాతం, బంగాళా దుంపలు 65.3 శాతం పెరిగాయి. దేశవ్యాపితంగా అత్యధికంగా వినియోగించే కూరగాయలు ఈ మూడే. ప్రభుత్వం దానికి వంత పాడే ఆర్థికవేత్తలు షరా మామూలుగా ఇది వాతావరణ సమస్యల వల్ల వచ్చిన సమస్య అని సాకులు చెప్పడానికి తంటాలు పడినా వాస్తవం మారిపోదు. ప్రతి ఏటా కొన్ని కూరగాయల ధరలు భరించలేని స్థాయిలో మండిపోతాయి. అప్పటికే బరువుల మయంగా వున్న కుటుంబాల బడ్జెట్ల నుంచి ఈ కారణంగా వేల కోట్లు గల్లంతవుతుంటాయి.

ప్రజలపై భారాలు

మరికొన్ని వినియోగ వస్తువులకు సంబంధించి కూడా ధరల పెరుగుదల విపరీతంగా వుంది. వంటనూనెలు కూడా ఆ పెరిగే వాటిలో భాగమే. గత మూడు నెలల్లో ముడి పామాయిల్ ధరలు 45 శాతం పైగా పెరిగిపోవడం కూడా ఇందుకు కొంత కారణం. ముడి పామాయిల్‌ను కేవలం ఆహార పదార్థాల తయారీలోనే గాక సబ్బులు, సౌందర్య సాధనాల తయారీలోనూ ఉపయోగిస్తారు. ఈ భారాలు కూడా నిస్సహాయులైన వినియోగదారులపైకి కంపెనీలు బదలాయించాయి.

బడా కంపెనీలకు లాభాలు కట్టబెట్టే తమ విధేయతను ఏ మాత్రం దాచిపెట్టుకోకుండా నిస్సిగ్గుగా ప్రదర్శించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం కొన్ని అత్యవసర మందుల ధరలు యాభై శాతం పైగా అంటే సగానికి సగం పెంచుకోవడానికి అనుమతినిచ్చింది. ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వును ఇందుకోసం వినియోగించింది. ఆస్తమా, టిబి, తలసేమియా వంటి వ్యాధుల చికిత్సకూ అలాగే బ్యాక్టీరియా వ్యాప్తిని అరికట్టడానికి ఉపయోగించే యాంటీ బయాటిక్స్‌కూ ఇది వర్తిస్తుంది. ఈ విధంగా ధరలు పెంచుకోనివ్వకపోతే ఫార్మా కంపెనీలు లాభాలు రావడం లేదు గనక ఈ మందుల ఉత్పత్తి తమకు లాభదాయం కాదని మానేస్తారని వాదన చేసింది.

పెట్రోలియం ప్రహసనం

ఇదే సమయంలో పెట్రోలియం ఉత్పత్తులపైన హద్దూ అదుపు లేని విధంగా సుంకాలు విధించడం ద్వారా ప్రజలపై పడిన భారానికి అంతే లేదు. అంతర్జాతీయ మార్కెట్లో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ముడి చమురు ధర 18 శాతం పడిపోయినప్పటికీ మోడీ సర్కారు వాటి ధరలు తగ్గించకుండా అదే స్థాయిలో కొనసాగించింది. 2022-23లో వివిధ రకాల పన్నులు, సెస్సుల, సుంకాలు రాయల్టీల ద్వారా కేంద్రానికి రూ. 3.5 లక్షల కోట్ల రాబడి వచ్చిందంటే హడలిపోవలసిందే. 2014లో మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఒక్క పెట్రోలియం ఉత్పత్తులపై పన్నుల విధింపు ద్వారానే రూ. 26.74 లక్షల కోట్ల ఆదాయం పొందింది. కనీసం మనసంటూ లేకుండా విధించే ఈ భారం రవాణా ఖర్చులు పెంచేసి ఆహార ధాన్యాలు, కూరగాయల వంటి సరుకులపై అనేక రూపాల్లో ప్రభావం చూపిస్తాయి.

ఆర్‌బిఐ బూటకాలు

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ఆర్‌బిఐ చేసే ప్రయత్నాల గురించి ఎంతగానో దృష్టి కేంద్రీకరిస్తుంటారు. అయితే అదంతా బూటకంగానే కనిపిస్తుంది. 2016 మే నుంచి గడిచిన 102 నెలలో చూస్తే వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ నిర్దేశించుకున్న నాలుగు శాతం 28 శాతం దాటిపోయిందని ఆర్థికవేత్తల ఒక అంచనా వెల్లడించింది. ఇకపై గరిష్ట పరిమితి ఆరు శాతంగా వుండాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ఆర్‌బిఐ 28 శాతం సందర్భాల్లో అందుకోలేకపోయింది. ద్రవ్యోల్బణం నియంత్రణ కావాలని ఆర్‌బిఐ చేసే హడావుడి కార్పొరేట్ సంక్షేమం కోసం ఉద్దేశించింది తప్ప ప్రజల ప్రయోజనాలతో ముడిపడింది కాదని తేలింది. ఈ చర్యలు బ్యాంకుల వడ్డీ రేట్లతోనూ ఇతర ఆర్థిక విధాన బేహారులతోనూ ముడిపడి వుండటమే ఇందుకు కారణమవుతుంది. ఎన్నిసార్లు వాగ్దానాలు గుప్పిస్తున్నా-ధరల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వ విధానం ఈ విధంగా పూర్తిగా కుప్పకూలిపోవడం-అనివార్య ఫలితమే. ఎందుకంటే ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే జరుగుతున్నది. వనరులు పెంచుకోవడానికి పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు పెంచుకోవడం వంటి మోసపూరిత పథకాలకు దిగడంతో పాటు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతపైన, విస్తరణపైన దృష్టి పెట్టి వుండాల్సింది. బహిరంగ మార్కెట్‌లో ధరల మంత్రజాలాన్ని అదుపు చేసేందుకు అది విరుగుడుగా పనిచేసి వుండేది. ప్రత్యేకించి కూరగాయలు (ఉల్లిపాయల వంటివి), ఆహారధాన్యాల (పప్పుధాన్యాలు తదితరాలు) వంటి అత్యవసర సరుకుల అక్రమ నిల్వదారులను చీకటి బజారు వ్యాపారాలను ఆట కట్టించేందుకు ఇప్పుడున్న చట్టాలను కఠినంగా అమలు చేయాల్సింది. ఒక విస్తృత పరిధిలో చూస్తే అత్యవసరమైన మందులను ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి వేగవంతం చేయవలసి వుంటుంది. ధరలు విపరీతంగా పెరగడానికి కారణమైన విద్య, వైద్య సేవల ప్రైవేటీకరణకు ముగింపు పలకాలి. వంటనూనెలు, పప్పు ధాన్యాలతో సహా ముఖ్యమైన వివిధ ఆహార పదార్థాల ఉత్పత్తి స్వయంసమృద్ధి సాధించే దిశలో ముందుకు సాగాలి. అంతేగాని గారడీలు, ఎన్నికల ఊకదంపుడు ప్రచారాలు మాత్రమే ధరలను తగ్గించలేవు. మరింత కార్యాచరణ అవసరం.

(అక్టోబరు 29 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

కవిత్వం

శబ్దం చేస్తుండాలి

అవకాశాలు ఆకాశం నుండి
ఊడిపడవు
అరచేతి గీతల్లో మురిపించి
ముచ్చట తీర్చవు
అలుపెరుగని ప్రయత్నంలో
పట్టు సడలని దృఢచిత్తంలో
తొలకరించి తొంగి చూస్తాయి.
బతుకులోన భవితలోన
మెరవాల్సిన వెలుగు రేఖలు
కేవలం నీ కోసం మాత్రమే
అనుకుంటే పొరపాటు.
నీ ఓటమి కోసం
గోతికాడి గుంట నక్కల్లా
కాచుక్కూర్చున్న
ఆషాఢభూతులు ఎందరో...!
గొంతు నిండుగా
గరళాన్ని నింపుకుని
పెదవులపై మాత్రం
చిరుహాసం పులుముకుని
నంగి వేషాల నడిమంత్రపు
శనిగాళ్ళు వెనుక నుండి
వెకిలి మాటలు రువ్వుతుంటారు
కారుకూతలు కూస్తుంటారు
ఆ నోళ్ళకి తాళం పడాలంటే...
నువ్వు గెలవాలి గెలిచి తీరాలి.
గెలుపంటే యుద్ధం
అందుకు చేస్తుండాలి శబ్దం
ఎవరైనా ఎప్పుడైనా
శబ్దం చేస్తుంటేనే ఉనికి
భద్రంగా వుంటుంది.

- వి.రాజగోపాల్, విజయనగరం.
సెల్ : 9490098036

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
O.A. No. 897 OF 2022

Between:
M/s HDFC Bank Ltd., Rep. by its Authorized Officer, Office at D.No. 50-96-5, Plot No. 175, Opp. Old SBH, Near NRI Hospital, Seethamma dhara, Visakhapatnam ***APPLICANT
And:
1. M/s. Ellammatalli Traders, Rep by its Proprietor Sri Maraka, Amudalapalli Village, Nizampatnam, Mandal, Guntur District, AP - 522314
2. Maraka Musalaiah, #1-170/A, Amudalapalli (V), Nizampatnam (M), Guntur (Dist), A.P.-522314.
3. N Ramachandra Raju, #1-170/a, Amudalapalli (V),Nizampatnam (M), Guntur (Dist), A.P.-522314.
***DEFENDANTS

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS NO. D.1 & D. 2 BY WAY OF PAPER PUBLICATION

D. 1. M/s Ellammatalli Traders, Rep by its Proprietor Sri Maraka, Amudalapalli Village, Nizampatnam, Mandal, Guntur District, AP - 522314.
D. 2. Maraka Musalaiah, #1-170/A, Amudalapalli (V),Nizampatnam (M), Guntur (Dist), A.P.-522314.
D. 3. N Ramachandra Raju, #1-170/A, Amudalapalli (V),Nizampatnam (M), Guntur (Dist), A.P.-522314.

1. WHEREAS the Applicant Bank has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 or at such time immediately thereafter according to the convenience of Tribunal on 11/11/2024, you are directed to collect the copy of the application and annexure on your appearance before the Tribunal.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader /Advocate duly instructed.
4. Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this the 1st Day of Nov, 2024.

Signature of the Officer
Authorized to issue summons

విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై మూడు వారాల్లో నిర్ణయం తీసుకోండి

- ట్రయల్ కోర్టుకు సుప్రీం ఆదేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సినీనటి కాదంబరి జత్వాని వ్యవహారంలో కె విద్యాసాగర్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశించింది. సినీనటి కాదంబరి జత్వాని కేసులో ప్రధాన నిందితుడు విద్యాసాగర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సమర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అక్టోబరు 10న ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే బెయిల్ అప్లికేషన్ దాఖలు చేసినట్లు విద్యాసాగర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బెయిల్ అప్లికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మూడు వారాల్లో బెయిల్ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అలాగే ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

రెవెన్యూ వ్యయంలో హెచ్చు తగ్గులు

- చర్చనీయాంశంగా ప్రభుత్వ ఖర్చుల తీరు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సాధారణంగా ప్రతి నెలా ఒకే మాదిరి ఉండాల్సిన రెవెన్యూ వ్యయంలో ఈ ఏడాది భారీ హెచ్చు తగ్గులు చోటుచేసుకోవడచం చర్చనీయాంశంగా మారింది. అలాగే జీతాలు, ప్రభుత్వ పింఛన్లు, సామాజిక ఫించన్లు, వివిధ సబ్సిడీ పథకాలకు ప్రతి నెలా ఒకేమాదిరి ఖర్చు అయ్యే విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఒక్కో నెలలో ఒకో రకంగా ఖర్చు కావడం, దానిలోనూ భారీ వ్యత్యాసం ఉండటం గమనార్హం. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత మే నెల్లోల అత్యధికంగా 15 వేలకోట్లకుపైగా ఖర్చు కాగా, ఏప్రిల్‌లో మాత్రం కేవలం దాదాపుగా ఎనిమిది వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత జూన్, జూలై నెలల్లో ఈ వ్యయం రూ. ఐదు వేల కోట్లకన్నా తక్కువుగా నమోదు అయ్యింది. ఇంత తక్కువగా ఖర్చు కావడం పట్ల ఆర్థికశాఖలోనే ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఆగస్టులో రూ. 11 వేల కోట్లవరకు ఖర్చు జరగ్గా, సెప్టెంబర్‌లో తక్కువ వ్యయం నమోదైంది.

సెప్టెంబర్ వరకు రెవెన్యూ వ్యయ వివరాలు (రూ. కోట్లలో)

నెల	2022-23	2023-24	2024-25
ఏప్రిల్	11,265	13,641	8495
మే	5,039	11,891	15,574
జూన్	11,510	13,117	5,200
జూలై	9,592	8,040	4,882
ఆగస్టు	5,600	7,453	10,876
సెప్టెంబర్	9,508	3,495	4,717
మొత్తం	52,514	57,637	49,744

సబ్సిడీల్లో కోతలా

కొన్ని నెలల్లో భారీగా రెవెన్యూ వ్యయం తగ్గడానికి సంక్షేమ పథకాల్లో విధించిన కోతలే కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. జూన్ మధ్య వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో సంక్షేమంపై వ్యయం తగ్గినట్లు చెబుతున్నప్పటికీ జూలై, సెప్టెంబర్‌లో మాత్రం ఎందుకు తగ్గిందన్నది ఆర్థికశాఖ ఇదమిద్ధంగా చెప్పలేకపోతోంది. అలాగే పింఛన్లలో కూడా కొన్ని నెలల్లో కత్తిరింపులు చోటుచేసుకుని ఉంటాయని భావిస్తున్నారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 11.11.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

PORANKI ARVOG BRANCH : PORA-44277, PORA-11404.
VIJAYWADA ARVOG BRANCH : VIJA-86035, VIJA-59957, VIJA-72494, VIJA-36430, VIJA-45096, VIJA-86607, VIJA-31202, VIJA-72687, VIJA-33877, VIJA-62865, VIJA-87434, VIJA-13582, VIJA-79875, VIJA-86263, VIJA-47398.

More Details, Please Contact :
Pappuru Nagaraju, Mobile : 9704755679

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ నెల 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఇవి డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను రాష్ట్రపతి ఆమోదించినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 26న (రాజ్యాంగ దినోత్సవం) పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లు కూడా తీసుకురావడానికి ప్రభుత్వం యోచిస్తోంది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీర్మానం కూడా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. 18వ లోక్‌సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి. మొత్తం సెషన్‌లో మొత్తం 15 సమావేశాలు జరిగాయి. ఇది సుమారు 115 గంటల పాటు సభ నిర్వహణ జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-2025 కేంద్ర బడ్జెట్‌ను జులై 23న సభలో ప్రవేశపెట్టారు. మొత్తం 27.19 గంటలపాటు జరిగిన చర్చలో 181 మంది సభ్యులు పాల్గొన్నారు. సెషన్‌లో మొత్తం 65 ప్రైవేట్ మెంబర్ బిల్లులను కూడా ప్రవేశపెట్టారు.

IKF Home Finance Limited
Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 Phone: 866+2474644, 2474633 Fax: 0866+2485755
Email: cs@ikfhomefinance.in Web: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE PERIOD ENDED SEPTEMBER 30, 2024

(Amount in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter ended			Half Year ended		Year ended
		30-Sep-24 (Unaudited)	30-Jun-24 (Unaudited)	30-Sep-23 (Unaudited)	30-Sep-24 (Unaudited)	30-Sep-23 (Unaudited)	31-Mar-24 (Audited)
1.	Total Income from Operations	4,418.99	4,799.62	2,920.27	9,218.60	6,341.46	14,436.66
2.	Net Profit / (Loss) for the period (before Tax and Exceptional items)	728.73	1,317.46	196.18	2,046.19	1,173.40	3,248.67
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional items)	728.73	1,317.46	196.18	2,046.19	1,173.40	3,248.67
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional items)	543.98	984.74	145.12	1,528.72	884.81	2,368.25
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	514.72	1,018.46	180.00	1,533.18	934.55	2,352.29
6.	Paid up Equity Share Capital	6,924.82	6,924.82	6,440.42	6,924.82	6,440.42	6,924.82
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in audited financials						14,413.93
8.	Securities premium	8,230.78	8,230.78	4,258.69	8,230.78	4,258.69	8,230.78
8	Net worth	22,847.87	22,333.15	15,481.34	22,847.87	15,481.34	21,314.70
9	Outstanding Debt	84,523.31	74,299.58	63,656.07	84,523.31	63,656.07	71,545.77
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-	-	-
11.	Debt Equity Ratio	3.70	3.33	4.11	3.70	4.11	3.36
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -						
	1. Basic: (Rs)	0.79	1.42	0.23	2.21	1.39	3.69
	2. Diluted: (Rs)	0.79	1.42	0.23	2.21	1.39	3.69
13.	Capital Redemption Reserve	-	-	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA	NA	NA

Note
a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.
b) For the items referred in sub-clauses (a), (b), (d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.
c) The previous year/period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

Place : Hyderabad
Date : 04-Nov-24

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది) (ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ఒక అనుబంధ సంస్థ)
నమోదిత కార్యాలయం : ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, అందేరి కుర్ల రోడ్, అందేరి (ఈ), ముంబాయి-400 059
టెలిఫోన్ : +91 22 2859 5093/6707 0100 ఫ్యాక్స్ : +91 22 2852 8549
ఇమెయిల్ : info@orixindia.com /www.orixindia.com/ సిఐఎన్ : U74900MH2006PLC163937

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సెక్యూర్డ్ లోన్‌లు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు వారికి సంబంధించిన ఆస్తులను సెక్యూర్డ్‌గా తాకట్టుపెట్టి రుణాలు పొందినారు. సంబంధిత లోను ఒప్పందం ప్రకారం నియమాలు మరియు షరతుల అనుసారం విఫలం చెందినారు మరియు ఇవి సక్రమంగా లేవు, వారి రుణాలను ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించడమైనది. ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారి బకాయిలు మొత్తం, జారీ చేసిన సంబంధిత నోటీసులలో పేర్కొనడమైనది దిగువ పట్టికలో చాలా వివరించబడింది మరియు సదరు మొత్తానికి తదుపరి వడ్డీ వర్తించును మరియు సంబంధిత తేదీల నుండి ఒప్పందం రేటు ప్రకారం చార్జ్ చేయబడును.

క్ర సం.	లోను ఖాతా నం.	లోను రకం	రుణగ్రహీతల పేరు	13(2) నోటీసు తేది ప్రకారం బకాయి	నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ వివరాలు
1	LN0000000015281	ఎస్ఎమ్ఇ సెక్యూర్డ్ లోను	1. అన్నాబత్తుల గణేష్ 2. అన్నాబత్తుల సునీత 3. మెసెర్స్. ప్రియ ఫ్యాన్సీ	INR 42,01,448.41/-	22.10.2024	**అంశం-1 :** ఆంధ్రప్రదేశ్-520015, కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, పాయకాపురం గ్రామం, రాధా నగర్ కాలనీ వద్ద ఉన్న ప్లాట్ నం.2214 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.77-86-11, ప్లాట్ ఏరియా 72 చ.గ.లు. లేదా 60.19 చ.మీ.లు. బ్లాక్ నం.86, ఆర్.ఎస్.నం.6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పి మరియు **హద్దులు : తూర్పు : 2205, పడమర : రోడ్డు, ఉత్తరం : 2215, దక్షిణం : 2213** **అంశం-2 :** ఆంధ్రప్రదేశ్-520015, కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, పాయకాపురం గ్రామం, రాధా నగర్ కాలనీ వద్ద ఉన్న ప్లాట్ నం.2215 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.77-86-11, ప్లాట్ ఏరియా 72 చ.గ.లు. లేదా 60.19 చ.మీ.లు. బ్లాక్ నం.86, ఆర్.ఎస్.నం.6పి, 8పి, 9, 10పి, 11పి1, 12పి1, 45పి, 46పి, 80పి, 81పి మరియు **హద్దులు : తూర్పు : 2204, పడమర : రోడ్డు, ఉత్తరం : 2216, దక్షిణం : 2214.** ఆస్తి ఏరియా మొత్తం 144 చ.గ.లు. లేదా 120.38 చ.మీ.లు. (ప్లాట్ నం.2214 కొలత 72 చ.గ.లు. లేదా 60.19 చ.మీ.లు. + ప్లాట్ నం.2215 కొలత 72 చ.గ.లు. లేదా 60.19 చ.మీ.లు.) డో.నం.77-86-11

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా పై పట్టికలో వివరించిన వివరాల ప్రకారం సంబంధిత తేదిలు మరియు ఇతర ఖర్చులతో ఒప్పందం వడ్డీరేటుతో ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు చెల్లించవలసిందిగా ఇక్కడ మిమ్మల్ని పిలువడమైనది, మీరు విఫలమైన కారణంగా, ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారు బకాయిలు రాబట్టుకొనుటకు పైన పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులకు వ్యతిరకంగా దిగువ సంతకందారుడు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 నిర్బంధంగా నిబంధనలు అమలుపర్చారు. తదుపరిగా సదరు సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం/లీజు లేదా ఏవిధంగానైనా బదిలీ చేయుటకు సదరు చట్టం యు/ఎస్ 13(13) ప్రకారం నిషేదించడమైనది.

తేది : 22.10.2024
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
శాఖా కార్యాలయం : చ76-8-10/1, ప్లాట్ నం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం విక్రయ నోటీసు
(రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/సాధారణ ప్రజలకు) (సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క రూల్ 9 (1)తో చదువుతూ రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకున్నారు,** దిగువ పేర్కొన్న రుణ ఖాతాలలో కంపెనీ బకాయిలను రియలైజేషన్ కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించబడుతుంది.

1: దరఖాస్తుదారు మరియు సహ దరఖాస్తుదారు పేరు& చిరునామా: 1) వెంకటేశ్వర డిపార్ట్‌మెంట్ స్టోర్స్, డో.నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, విజయవాడ-520007, ఆంధ్రప్రదేశ్, 2. లింగమల్లు వెంకటేశ్వర్లు (మరణించిన వారి చట్టపరమైన వారసులు) లింగమల్లు హైమవతి (చట్టపరమైన వారసులు), డో.నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబదిట, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. 3. లింగమల్లు నాగ వెంకట సాయి కుమార్ (చట్టపరమైన వారసులు) డో.నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబదిట, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్. 4. వుటుకూరి నాగ వెంకటలక్ష్మి సుప్రియ (చట్టపరమైన వారసులు), వటుకూరి నాగ వెంకట రామకృష్ణ, నం.4-24-1/ఎ, ముక్క అప్పారావు వీధి, లంబాడిపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. 5. లింగమల్లు హైమవతి, డో.నం.5-6-59/106/2, తమ్మిన కృష్ణ వీధి, శక్తి ఇండస్ట్రీస్, లంబదిట, విజయవాడ-520002, ఆంధ్రప్రదేశ్.

ఖాతా నం.: 3574184-22303221, పూర్తి బకాయి మొత్తాలు: 05-11-2024 నాటికి రూ.40,88,832/- (నలభై లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే).

సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: ..... నిల్.

స్థిరాస్తి వివరాలు

సెక్యూరిటీలు-1 షెడ్యూల్ : కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా విజయవాడ, విద్యాధరపురం ఆర్.ఎస్.నం.143, మున్సిపల్ వార్డు నం.30, పాత మూల్యాంకనం నం.3826బి/20ఎ, కొత్త మూల్యాంకనం నం.34464, డో.నం.5-6-59/106/2, పరిధి 160-0 చ.గ.లు. లేదా 133-78 చ.మీ.లు. సైట్ తో గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తు ఆర్.సి.సి. భవనంతో క్రింది విధమైన సరిహద్దులు : ఉత్తరం : డి.ఎల్.నరసింహం ఆస్తి 24-8 అ.లు., దక్షిణం : 33-0 అ.లు. వెడల్పు రోడ్డు 24-8 అ.లు., తూర్పు : కొంచెర్ల హనుమాచారి ఆస్తి 58-6 అ.లు., పడమర : కె.చాంద్ ఆస్తి 58-6 అ.లు.

రిజర్వు ధర	బయానా మొత్తం	బిడ్ పెంపుదల మొత్తాలు	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డికు చివరి తేది మరియు సమయం
Rs.70,75,980/-	Rs.7,07,598/-	Rs.1,00,000/-	10-12-2024 at 11 AM to 12 Noon	09-12-2024 up to 06:00 p.m

టెండరు కం వేలం అమ్మకపు నియమాలు మరియు నిబంధనలు:

1. 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** లేదా యాక్షన్ టైగర్ మొబైల్ ఆప్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్ ద్వారా వేలం అమ్మకం ఉంటుంది. **2.** ఆసక్తిగల బిడ్డరుదారు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా **https://www.bankeauctions.com** తో (**https://www.bankeauctions.com** తో పేరును రిజిస్టర్‌చేయుటతో ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును) పైన ఉన్న "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"కి అనుకూలంగా డ్రా చేయబడిన రిజర్వ్ ధరలో 10% ఇఎమ్‌డి కోసం ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఇఎమ్‌డి చెల్లించబడుతుంది. వెబ్ పోర్టల్‌లో బిడ్డర్ నమోదు చేసిన తర్వాత (ఒకసారి), బిడ్ డాక్యుమెంట్‌లను సమర్పించే చివరి తేదీ మరియు సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలనుకుంటున్న బిడ్డర్/కొనుగోలుదారు కింది పత్రాల కాపీలను పొందవలసి ఉంటుంది. 1) ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ; 2) పాన్ కార్డ్ యొక్క కాపీ; 3) గుర్తింపు రుజువు/ చిరునామా రుజువు (కెవైసి) అనగా. ఓటరు ఐడి కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; అది లేకుండా బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-2 మరియు 3 యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయడం (వెబ్ పోర్టల్ https//www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: అప్పుడు సరిగ్గా పూరించిన తర్వాత మరియు సంతకం చేయడం కూడా అవసరం. లానిగ్ ఐడి మరియు పాస్‌వర్డ్ నెలకొల్పుట, డేటా అప్‌లోడింగ్‌చేయుట, బిడ్ పత్రాలు సమర్పించుట, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్‌పై శిక్షణ/డిమానుస్ట్రేషన్ మొ॥వాటిలో కావలసిన సహకారానికి సంప్రదించండి: **మెసెర్స్.సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోచెం బిల్డింగ్, బిల్డింగ్ నం.301, గుర్గావ్, హర్యాణ, పిన్ : 122015, ఇ మెయిల్ ఐడి :**support@bankeauctions.com, **నపోర్ట్ హెల్ప్‌లైన్ నంబర్లు : 124-4302020/21/22/23, 7291981124 / 1125 / 1126, సేల్స్ ఎంక్వయిరీస్ :** sales@bankeauctions.com, **7291981129. 3.** వేలంలో ఉంచబడిన ఆస్తులను మరియు శాఖను సందర్శించాలని మరియు ఛార్జీలు, భారాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందాలని అతను ఉద్దేశించిన బిడ్డరుదారులు సూచించబడ్డారు. కొనుగోలుదారు తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారించుకోవాలి మరియు అన్ని అంశాలలో తనను తాను/ఆమె/తనను తాను సంతృప్తి పరచుకోవాలి. ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏదైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తికి జోడించబడి ఉంటే, వాటిని విజయవంతమైన బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) నిర్ధారించి చెల్లించాలి. బిడ్డర్(లు)/కాబోయే కొనుగోలుదారు(లు) బిడ్‌లను సమర్పించే ముందు, పైన పేర్కొన్న వాటికి సంబంధించి మరియు పైన పేర్కొన్న ఆస్తి/ఆస్తిలకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలకు సంబంధించి తమ స్వంత ఆసక్తితో తనను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని అభ్యర్థించబడ్డారు. **4.** ఉద్దేశించిన బిడ్డర్లు వేలం కోసం వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె తన కొరకు వేలం వేస్తున్నట్లు లిఖితపూర్వకంగా ఒక ప్రకటన ఇవ్వాలి. అధీకృత వ్యక్తిని అనుమతించలేదు. **5.** ఉద్దేశించిన బిడ్డర్‌లు తమ బిడ్‌లను **మేనేజర్, మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, భవానిపురం, విజయవాడ-520012 పొందవచ్చు. వేలం వేదిక :76-8-10/1, ఎఫ్.నం.-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, భవానిపురం, విజయవాడ-520012.** **6**. మెసెర్స్.హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు సంబోధించిన సీల్డ్ ఎన్వలప్‌లలో సూచించిన టెండర్ ఫారమ్‌లో, రిజర్వ్ ధరలో 10 శాతం ఇఎమ్‌డి కోసం పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు సమర్పించాలి. "హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్" కొరకు 09-12-2024న సాయంత్రం 6 గంటలలోపు లేదా టెండర్-కమ్-వేలం విక్రయానికి అనుకూలంగా డ్రాని చేయడం ద్వారా తెలియజేయబడింది. **7.** ఆస్తి మరియు ఇతర వివరాల తనఖీ కొరకు, **మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012, 76-8-10/1, ఎఫ్.నం-4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, భవానిపురం, విజయవాడ-520012 - మహమ్మద్ జమాలుద్దీన్ (8919595670) మరియు రాఘవేంద్ర (9848102103), మహమ్మద్ ఖాసీం (7386748107) మరియు చింతపల్లి సతీష్ (9000249815)** సంప్రదించగలరు **"ఎక్కడ ఉన్నాయో" మరియు " ఏమి ఉన్నాయో"** ఆధారంగా ఆస్తులు విక్రయించబడతాయి. **8.** టెండర్-కమ్-వేలం విక్రయం 10-12-2024న ఉదయం 10:30 గం.కు ఉద్దేశించిన బిడ్డర్‌ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్‌లు తెరవబడతాయి. సాధారణంగా క్లోజ్డ్ టెండర్ల ద్వారా అదే జరిగినప్పటికీ, అధీకృత అధికారి తన స్వంత అభీష్టానుసారం, క్లోజ్డ్ టెండర్ ప్రక్రియలో అందుకున్న దానికంటే ఎక్కువ బిడ్‌ను కోట్ చేయాలనుకునే ఆసక్తిగల బిడ్డర్‌ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చు. ఒక ఈవెంట్, అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి విక్రయం ఇవ్వబడుతుంది. అయితే, విక్రయం **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. **9.** విజయవంతమైన బిడ్డర్ సేల్ మొత్తంలో 25% (చెల్లించిన ఇఎమ్‌డితో సహా) వెంటనే అదే రోజున లేదా తర్వాత పని దినం కంటే అమ్మకం పూర్తయిన తర్వాత మరియు 75% బ్యాలెన్స్ మొత్తాన్ని ధృవీకరించిన అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి. విఫలమైతే 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్, పైన పేర్కొన్న మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లింపు చేయడంలో విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్ పరిగణించబడతారు మరియు విక్రయాన్ని పూర్తి చేయడానికి అర్హులు. **10.** ఇక్కడ నిర్దేశించిన కాల పరిమితిలోపు మొత్తం విక్రయ పరిశీలనను స్వీకరించిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారుకు అనుకూలంగా అధీకృత అధికారి ద్వారా విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది. **11.** విజయవంతమైన కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైనవి వంటి రవాణా కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను చట్టం ప్రకారం వర్తించవచ్చు. **12.** విజయవంతమైన బిడ్డర్ చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే, ప్రభుత్వం, ప్రభుత్వ బాధ్యతలు మరియు స్థానిక సంస్థలకు చెల్లించాలి. **13.** అధీకృత అధికారికి టెండర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను బిడ్ చేయడానికి మరియు ఏ కారణం చెప్పకుండానే వేలాన్ని మార్చడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి మరియు ఎటువంటి కారణం చూపకుండా విక్రయానికి సంబంధించిన ఏవైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకానికి సంబంధించిన షరతులను సవరించడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది.

తేది : 05-11-2024, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, మెసెర్స్. హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

LAURUS Labs
Chemistry for Better Living

లారస్ ల్యాబ్స్ లిమిటెడ్
CIN: L24239AP2005PLC047518
నమోదిత కార్యాలయం: లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, E.బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్-531021.
కార్పొరేట్ కార్యాలయం: 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం.7, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034, తెలంగాణ, ఇండియా
ఫోన్ : + 91 40 3980 4333; **ఫ్యాక్స్ :** + 91 040 3980 4320
ఇమెయిల్: secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్ :** www.lauruslabs.com

ప్రకటన

నవంబర్ 06, 2024 గా 'రికార్డు తేది"తో '2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2/- చొప్పున ముఖ విలువ కలిగిన వాటా ఒక్కింటికి రూ. 0.40 పైసల మధ్యంతర డివిడెండ్ కంపెనీ ప్రకటనను అనుసరించి కంపెనీ ద్వారా నవంబర్ 01, 2024 తేదినాటి 'రికార్డు తేది నోటీసు'కు తదుపరిగా, వాటాదారులకు తెలియజేయునది ఏమనగా ఆర్థిక చట్టం 2020 ద్వారా సవరించబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 (చట్టం) ప్రకారం ఏప్రిల్ 01, 2020 తర్వాత కంపెనీ చెల్లించిన లేదా పంపిణీ చేసిన డివిడెండ్‌లు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.5,000/- కంటే ఎక్కువ మొత్తంలో వాటాదారుల చేతుల్లో పన్ను విధించబడతాయి మరియు కంపెనీ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వాటాదారులకు చెల్లించే డివిడెండ్ నుండి మూలం వద్ద పన్ను (టిడిఎస్) తీసివేయవలసి ఉంటుంది.

వివిధ కెటగిరిల యొక్క నిర్దేశిత రేట్లు మరియు డిక్లరేషన్ల ప్రక్రియ క్రింది విధంగా ఉన్నాయి:

1) నివాసిత వాటాదారు:

వివరాలు	టిడిఎస్ రేటు
పాన్ తో	10% లేదా భారత ప్రభుత్వం ద్వారా పేర్కొన్న విధంగా
పాన్ లేకుండా/ చెల్లని	20% లేదా భారత ప్రభుత్వం ద్వారా పేర్కొన్న విధంగా
ఫారం 15 జి లేదా 15 హెచ్‌లో డిక్లరేషన్ సమర్పణ	లేదు

పై ప్రయోజనం కోసం, తక్కువ టిడిఎస్ రేటు యొక్క ప్రయోజనాన్ని పొందడానికి మరియు వాటాదారులకు టిడిఎస్ సర్టిఫికేట్‌లను అందించడానికి కంపెనీకి వీలు కల్పించేందుకు వాటాదారులు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో వారి పాన్‌ను అప్‌డేట్ చేయాలని అభ్యర్థించడమైనది.

2) నివాసితేతర వాటాదారు:

టిడిఎస్ రేటు @ 20% ప్లస్ వర్తించే సర్‌ఛార్జ్ మరియు సెస్సు (లేదా) భారతదేశం మరియు వారి నివాస దేశం (ఏది తక్కువైతే అది) మధ్య ద్వంద్వ పన్ను ఎగవేత ఒప్పందం (DTAA) కింద వర్తించే పన్ను ఒప్పంద రేటు క్రింది అవసరాల లోబడి ఉంటుంది:

నవంబర్ 09, 2024న లేదా అంతకు ముందు secretarial@lauruslabs.com కి ఇమెయిల్ పంపడం ద్వారా పన్ను ఒప్పంద ప్రయోజనాలను పొందేందుకు ఈ క్రింది పత్రాలను అందించాల్సిందిగా నాన్ రెసిడెంట్ షేర్‌హోల్డర్‌లను అభ్యర్థించడమైనది.

- భారతదేశంలో "శాశ్వత స్థాపన లేదు" కోసం ప్రకటన;
- ప్రయోజనకరమైన యాజమాన్య ప్రకటన;
- ఆ.సం. 2024-25కి పన్ను రెసిడెన్సీ సర్టిఫికేట్ (టిఆర్‌సి);
- ఫారం 10 ఎఫ్ మరియు
- భారతీయ పాన్ కాపీ (అందుబాటులో ఉంటే)

పై పేర్కొన్న పత్రాలు నవంబర్ 09, 2024న లేదా అంతకు ముందు సబ్జెక్ట్ లైన్: **(టిడిఎస్ మినహాయింపు పత్రాల)**తో secretarial@lauruslabs.com కి ఇ-మెయిల్ చేయబడాలి.

తదుపరిగా, డివిడెండ్ మొత్తాన్ని అందుకోవడానికి ఇమెయిల్ ఐడిలు మరియు /లేదా బ్యాంక్ ఖాతా వివరాలను కలిగి ఉన్న షేర్‌హోల్డర్‌లు, వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో రిజిస్టర్ చేసుకోని వారు తమ ఇమెయిల్ ఐడిలు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో రిజిస్టర్ చేసుకోవలసిందిగా/ అప్‌డేట్ చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

తదుపరి, నోటీసు కంపెనీ వెబ్‌సైట్: www.lauruslabs.com లో కూడా అందుబాటులో ఉంది.

బోర్డు ఆదేశాల మేరకు
లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ తరపున
సం/- జి. వెంకటేశ్వర రెడ్డి
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: నవంబర్ 05, 2024

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ మృతి

- సిఎం సంతాపం

ప్రజాశక్తి- చీడికాడ(అనకాపల్లి)

సత్యనారాయణ (ఫైల్)

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ (99) వయోభారంతో కన్ను మూశారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పెదగోగాడలోని ఆయన స్వగృహంలో మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన ఆయన 1983 ఎన్నికల్లో వి మాడుగుల నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ఐదు పర్యాయాలు ఏకధాటిగా 1999 వరకూ ఎమ్మెల్యేగా గ్రామీణ ప్రాంతం నుంచి గెలిచి అప్పట్లో పేరుగాంచారు. ఎన్‌టి రామారావు హయాంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కమిటీ మెంబర్‌గా రెండు సార్లు సేవలందించారు. ఆయన మృతితో మాడుగుల నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సత్యనారాయణ మృతికి సిఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సత్యనారాయణ భౌతికకాయం వద్ద జిల్లాలోని పలు పార్టీల, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నివాళ్లర్పించారు. బుధవారం ఉదయం సత్యనారాయణ స్వగ్రామం పెదగోగాడలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సత్యనారాయణకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

ఎఎన్‌యు వెబ్ సైట్‌లో హాల్ టికెట్లు

ప్రజాశక్తి - ఏఎన్‌యు (గుంటూరు జిల్లా)

కర్నూలు జిల్లా శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న దూర విద్యార్థులకు నూతన హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచామని దూరవిద్య కో ఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్ మంగళవారం తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో దూరవిద్య పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కేంద్రంలో పరీక్షలు రాసే విద్యార్థులకు కర్నూలు పట్టణంలోని ఎస్ఎల్ఎస్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తు న్నామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాన్ని మార్చిన దృష్ట్యా విద్యార్థులకు నూతన హాల్ టికెట్లు అందించడం జరుగుతుందని, వర్సిటీ వెబ్‌సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

మాజీ మంత్రి 'కాకాణి' హౌస్ అరెస్ట్

- వైసిపి శ్రేణుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని మంగళవారం నెల్లూరు తన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో పోలీసుల తీరును నిరసిస్తూ వైసిపి శ్రేణులు అక్కడకు చేరుకొని ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆయన కుమారుడు కనుపూరు కాలువకు సంబంధించిన కాంట్రాక్ట్ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ రైతులతో కలిసి నేరుగా అక్కడకు వెళ్లడానికి కాకాణి ప్రయత్నం చేశారు. తన నివాసం నుంచి అనుచరులతో బయలు దేరడానికి సిద్ధమయ్యారు. అప్పటికే పోలీసులు కాకాణి నివాసాన్ని చుట్టుముట్టారు. అనుమతి లేకుండా వెళ్లడానికి వీల్లేదంటూ వెంకటాచలం, నెల్లూరు 5 టౌన్ సిఐలు సుబ్బారావు, కిశోర్‌కుమార్ అడ్డుకున్నారు. వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున కాకాణి నివాసానికి చేరుకున్నారు. పోలీసులకు, టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా స్వామ్యంలో ప్రతిపక్ష నేతలకు స్వేచ్ఛలేకుండా చేయడం సరికాద న్నారు. ఈ నెల 11 వరకు కాంట్రాక్టర్లకు సమ యం ఉందని, ఏవో అవకతవకలు ఉండడం వల్లే అప్పుడే ఎమ్మెల్యే, ఆయన కుమారుడు పనులు పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాజీ మంత్రి కాకాణిని కలిసి సంఘీభావం తెలిపారు. కాకాణిని మధ్యాహ్నం వరకు పోలీసులు ఆయనను గృహ నిర్బంధంలోనే ఉంచారు.

ఉద్యమ గళం విజయగౌరి

- పరిచయ సభలో ద్రవిడ యూనివర్సిటీ మాజీ విసి కెఎస్.చలం, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

అభివాదం చేస్తున్న కెఎస్.చలం, ఎంవిఎస్.శర్మ, నక్క వెంకటేశ్వర్లు, పిడిఎఫ్ అభ్యర్థి విజయగౌరి తదితరులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న, యుటిఎఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయగౌరి ఉద్యమ గళమని ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ కెఎస్.చలం, ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ అన్నారు. ఆమెను గెలిపించుకోవడం ద్వారా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఏర్పడుతుందని పేర్కొన్నారు.. విజయగౌరి పరిచయ సభ విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీ మోహన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సభలో కెఎస్.చలం మాట్లాడుతూ నేడు ప్రభుత్వ విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీన్ని కాపాడుకోలేకపోతే రాబోయే కాలంలో దేశాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం కీలకమని పేర్కొన్నారు. నేడు ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకి నెట్టబడిందని, రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో రంగాన్ని పరిరక్షించుకోవడానికి, ఉత్తరాంధ్ర వాణి చట్టసభల్లో వినిపించడానికి విజయగౌరి గెలుపు అవసరమన్నారు. ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ విజయగౌరి గెలుపునకు అహర్నిశలూ ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. విద్యారంగ పరిరక్షణకు ఇప్పటికే ఉద్యమాలు నడిపిన ఆమెను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. జిఒ 117 ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరుస్తోందని వివరించారు. దీనిని అడ్డుకోవడానికి విజయగౌరిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా చట్టసభలోకి పంపాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గానికి పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ మాట్లాడుతూ విజయగౌరి గెలిస్తే ఉత్తరాంధ్ర వాణిని చట్టసభల్లో వినిపిస్తారన్నారు. సమావేశంలో సర్వశిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కాంతారావు, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు డి.రాము, ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు దాసరి నాగేశ్వరరావు, బిఆర్.అంబేద్కర్, జి.చిన్నబాయి, రమేష్ చంద్ర పట్నాయక్, ఈశ్వరరావు, రమేష్, భాస్కర్, బాబూరావు, శ్రీరామ్మూర్తి, చౌదరి రవీంద్ర, నాగమణి, కిశోర్ కుమార్, రెడ్డి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి మృతిపై అనుమానాలు

- విచారణ కమిటీ వేసి నిగ్గుతేల్చాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని బిసి వసతి గృహంలో అనుమానాస్పదంగా మృతి చెందిన ఏడో తరగతి విద్యార్థి కొణతాల శ్యామలరావు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె.రవికుమార్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మరణించిన విద్యార్థి మరణం సాధారణమైంది కాదని, ఈ మరణం వెనుక ఉన్న కారణాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల నుంచి విద్యార్థికి, వసతి గృహం వార్డెన్ జానకిరామ్‌కు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని తెలిపారు. శనివారం రాత్రి కూడా విద్యార్థి అంతు చూస్తానని వార్డెన్ బెదిరించినట్లు తోటి విద్యార్థులు తెలిపారన్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు విద్యార్థి స్పృహ కోల్పోతే 10 గంటల వరకు ఆస్పత్రికి తీసుకెళ్లకపోవడం దారుణమన్నారు. కక్షపూరితంగానే వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. హాస్టల్ పక్కనే ఉన్న ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లకుండా దూరంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వార్డెన్ వేధింపులకు పూసపాటిరేగలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఇప్పుడు ఈ మరణం కూడా అటువంటిదేనని అన్నారు. విద్యార్థి మరణంపై ప్రభుత్వం తక్షణమే విచారణ కమిటీ వేయాలని, నిర్లక్ష్యంగా ఉన్న వార్డెన్ జానకిరామ్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం అందించాలని కోరారు. అనంతరం డిఆర్‌ఒ శ్రీనివాసమూర్తికి వినతి అందజేశారు. దీనిపై ఆర్‌డిఒ స్పందించారు. విద్యార్థి మృతిపై విచారణ చేసి నివేదిక అందించాలని డిబిసిడబ్ల్యుఒను ఆదేశించారు. ఆందోళనలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సమీరా, అర్.శిరీష, తదితరులు పాల్గొన్నారు.

హత్యకు పాల్పడిన నిందితుల ఇల్లు కూల్చివేత

ప్రజాశక్తి - కాజులూరు (కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో ముగ్గురిని హత్య చేసిన నిందితుల ఇంటిని గ్రామస్తులు మంగళవారం కూల్చేశారు. దీపావళి పండుగ రోజున శలపాక గ్రామంలోని చిన్నపేటలో రెండు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో బత్తుల రాజు (49), బత్తుల చిన్నయ్య (56), బత్తుల రమేష్ (28) హత్యకు గురయ్యారు. ఈ హత్య కేసులో నిందితులు పొట్లకాయల నాగేశ్వరరావు, పొట్లకాయల బేబి, పొట్లకాయల దొరబాబు, పొట్లకాయల సుబ్రహ్మణ్యం, పొట్లకాయల వినోద్ కుమార్ అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. నిందితులను పట్టుకుని అరెస్టు చేయాలని గ్రామస్తులు ఇటీవల కాకినాడ డిఎస్‌పికి వినతిపత్రం అందించారు. ఐదు రోజులైనా నిందితులను పట్టుకోకపోవడంపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు మూకుమ్మడిగా కలిసి నిందితుల ఇంట్లో ఉన్న సామగ్రిని బయటపడేసి ఇంటిని ధ్వంసం చేశారు. తహశీల్దార్ శివకుమార్, కోరంగి ఎస్ఐ సత్యనారాయణ అక్కడికి చేరుకుని గ్రామస్తులను సముదాయించారు. ఇలాంటి పనులు చేయడం సరికాదని, త్వరలోనే నిందితులకు పట్టుకొని కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో గ్రామస్తులు శాంతించారు.

శాంతిభద్రతల రక్షణే కీలకం

- గత పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం : హోం మంత్రి
- అనంతలో ఘనంగా డిఎస్‌పి పాసింగ్ అవుట్ పరేడ్

డిఎస్‌పి శిక్షణ పూర్తి చేసుకున్న వారితో హోంశాఖ మంత్రి, డిజిపి

ప్రజాశక్తి - అనంతపురం క్రైం

రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణే కీలకంగా నిజాయితీ, నిబద్ధతతో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డిఎస్‌పిల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హోం మంత్రితో పాటు డిజిపి ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొబేషనరీ డిఎస్‌పిలకు దిశానిర్దేశం చేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదని, ఇందులో 24/7 విధుల్లో ఉండాల్సి ఉంటుందని, నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలన్నారు. పోలీసు శాఖకు అన్ని సౌకర్యాలూ కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో పోలీసుశాఖ నిర్వీర్యం అయ్యిందని విమర్శించారు. గ్రేహౌండ్స్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం రూ.తొమ్మిది కోట్లకు యుసిసి ఇవ్వకపోవడం వల్ల రూ.200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను పటిష్టం చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రే స్వయంగా ఆయా జిల్లాల ఎస్‌పిలతో మాట్లాడి అప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి మహిళలు, చిన్నారుల రక్షణపై ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతోందన్నారు. శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డిఎస్‌పిలకు పతకాలు, ట్రోఫీలను హోం మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సిహెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి పాల్గొన్నారు.

గత తప్పులను సరిదిద్దుతున్నాం : డిజిపి

శాంతిభద్రతల రక్షణ విషయంలో గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని, ప్రస్తుతం వాటిని సరిదిద్దడంపై దృష్టిపెట్టామని డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని, రాజకీయ ఒత్తిళ్లలో పనిచేయబోమని స్పష్టం చేశారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని, ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడం ఏమిటని కొందరు ప్రశ్నించడం సరికాదన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత కూడా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపిఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వినియోగించలేదన్నారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఐజి సంజయ్‌పై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని చెప్పారు. ఆయనపై విచారణ నివేదిక జిఎడికి వెళ్లిన తర్వాత తమకు వస్తుందని తెలిపారు.

భూముల వద్ద మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

'సరస్వతి' భూములపై విచారణ చేపడతాం

- దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చ
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా)

ప్రజలకు, ప్రభుత్వానికి చెందిన భూములను లాక్కొని అవేదో తమ సొంత ఆస్తిలా జగన్ కుటుంబ సభ్యులు కోర్టుల్లో కొట్టుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సరస్వతి పవర్ ప్లాంట్ కోసం 2007-08లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల నుండి 1184 ఎకరాలతోపాటు చుక్కల భూమి 77 ఎకరాలు, అసైన్డ్ భూమి 24 ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. సగానికిపైగా భూములు బెదిరించి లాక్కున్నవేనని, 400 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూములుగా మార్చి దోచుకున్నారని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. సరస్వతి పవర్ ప్లాంట్ కింద ఎంత భూమి ఉంది, ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగాయనే దానిపై విచారణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటల కింద మరో 23.4 ఎకరాలను దోచుకున్నారని విమర్శించారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకపోగా ఆ భూములను అమ్ముకున్నారని, ప్రశ్నించిన రైతులపై బాంబులు, మారుణాయుధాలతో దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో కృష్ణా నది నుండి 196 కోట్ల లీటర్ల నీరు వాడినట్లు చూపుతున్నారని, లేని ఫ్యాక్టరీకి నీటిని ఎలా ఉపయోగించారని ప్రశ్నించారు. ఈ విషయంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. సరస్వతి భూముల విషయంలో గతంలో ఈ ప్రాంతంలో రైతులపై అనేక దాడులు జరిగాయని, ఇకపై వారికి ఏ ఇబ్బంది కలిగినా జిల్లా ఎస్‌పిదే బాధ్యతని తెలిపారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట రహదారిపై రాస్తారోకో చేస్తున్న కార్మికుల కుటుంబాలు, నాయకులు

ఎసిసి కార్మికులకు న్యాయం చేయండి

- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి

ప్రజాశక్తి-తాడేపల్లి (గుంటూరు జిల్లా)

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి కోరారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల నాయకత్వంలో మంగళవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు రాస్తారోకో, ధర్నా జరిగింది. ఈ ధర్నాకు సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమ కుటుంబ సభ్యులతో సహా తరలివచ్చారు. ధర్నాకు సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అధ్యక్షత వహించారు. రమాదేవి మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందో? యజమానుల పక్షాన నిలబడుతుందో తేల్చుకోవాలని అన్నారు. ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ తర్వాత అనేక ప్రభుత్వాలు మారాయని, కార్మికుల సమస్యలు మాత్రం నేరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి కార్మికులకు మధ్యవర్తులుగా ఉండి సమస్యను పరిష్కారానికి ముఖ్యమంత్రిని, మంత్రులను పదేపదే కోరుతున్నా పట్టించుకోలేదన్నారు. కార్మికుల నష్టపరిహారానికి సరిపడా భూములు దక్కే వరకూ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. సభలో వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు పాశం రామారావు, దొంతి రెడ్డి వేమారెడి, ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, దర్శనపు సామేలు తదితరులు మాట్లాడారు.

నత్తనడకన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దీపం -2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం బుకింగ్‌కు స్పందన కనబడుతున్నప్పటికీ వినియోగదారులకు సిలిండర్లు మాత్రం నత్తనడకన అందుతున్నాయి. ఈ నెల 4వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ఐదు రోజుల్లో 16,82,646 ఉచిత సిలిండర్ల కోసం గ్యాస్ వినియోగదారులు బుకింగ్ చేసుకోగా, ఆయా గ్యాస్ ఏజెన్సీలు కేవలం 6,46,350 సిలిండర్లను మాత్రమే వినియోగదారులకు అందించాయి. దీపావళి కానుకగా సిఎం చంద్రబాబునాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమానికి ఈ నెల 1న శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలం, ఈడుపురంలో శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. సిలిండర్స్ బుక్ చేసుకున్న వారికి 48 గంటల్లో వారి ఖాతాల్లో గ్యాస్‌కు చెల్లించిన నగదు జమ అవుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో జమ కావడంలో కూడా ఆలస్యం జరుగుతోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు సిలిండర్స్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు రూ.38.07 కోట్లు సబ్సిడీ అందించాల్సి ఉండగా, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.16.97కోట్ల సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. ఈనెల 4న ఒక్క రోజే దీపం-2 పథకం కింద 64,980 గ్యాస్ సిలిండర్లు బుక్ కాగా, 17,313 సిలిండర్లు డెలివరి చేసినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు సెయింట్ జాన్స్ విద్యార్థిని ప్రియూష ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణాజిల్లా)

ప్రియూషను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సంతోష్ కుమార్

ఈ నెల 17 నుండి 21 వరకు జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న జాతీయ పాఠశాల క్రీడా సమాఖ్య అండర్-17 పోటీలకు కృష్ణా జిల్లా గన్నవరం సెయింట్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని ధనాల నాగ ప్రియూష ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సంతోష్ కుమార్ మంగళవారం తెలిపారు. అక్టోబర్ 20 నుండి 22 వరకు నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రియూష తనదైన శైలిలో క్రీడా నైపుణ్యం ప్రదర్శించి శాబర్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు చెప్పారు. దీంతో జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపల్‌తో పాటు స్కూల్ సిబ్బంది అభినందించారు.

కోత విధించిన జీతాలు తక్షణమే చెల్లించాలి

- ఎంపిఎన్‌హెచ్ఎం జెఎసి డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు అక్టోబరు నెలలో కోత విధించిన జీతాలను తిరిగి చెల్లించాలని, ముఖాధారిత హాజరు (ఎఫ్ఆర్ఎస్)లో సాంకేతిక సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ ఈ విధానంలో కోతలు నిలుపుదల చేయాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబును సచివాలయంలో కమిటీ గౌరవ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, ఛైర్మన్ దయామణి, కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు ఏడుకొండలు, ఎపిఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్స్ ఫెడరేషన్ నాయకులు శిరీష మంగళవారం వినతిపత్రం అందజేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ వచ్చే అతి తక్కువ జీతాలలో భారీ స్థాయిలో కోత విధించడం వల్ల ఆర్థికంగా నష్టం జరిగిందన్నారు. మరోవైపు ఈ విషయాన్ని ప్రభుత్వం ముందుగా సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌లోని లోపాలను సవరించకుండా ఇదే పద్ధతి అమలు చేస్తే ఉద్యోగులకు వేతనాలు వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో పని చేసే ఉద్యోగులకు ఇంటర్నెట్ సమస్య వల్ల ఎఫ్ఆర్ఎస్ ఒక్కోసారి ఆలస్యమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఆదివారాలు, పబ్లిక్ హాలిడేస్‌లోనూ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేయాలనే సంకేతాలు, షిఫ్ట్ డ్యూటీల్లో, వీక్లీ ఆఫ్, డే ఆఫ్ తదితర సందర్భాల్లో ఉద్యోగులకు ఆబ్సెంట్ నమోదవుతుందని చెప్పారు. కొన్నిసార్లు ముఖాన్ని గుర్తించలేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయన్నారు.

పిటిషన్‌ను వాపస్ తీసుకున్న మంత్రి

ప్రజాశక్తి-అమరావతి

అమలాపురం మేజిస్ట్రేట్ కోర్టులో తనపై విచారణలో ఉన్న కేసు కొట్టేయాలంటూ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి శుభాశ్ వేసిన పిటిషన్‌ను మంగళవారం ఉపసంహరించుకున్నారు. చట్టప్రకారం ప్రత్యామ్నాయ విధానాన్ని అనుసరించేందుకు వీలుగా పిటిషన్‌ను వాపస్ తీసుకునేందుకు అనుమతినివ్వాలని న్యాయవాది కోరారు. ఇందుకు న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పులస చేపపై పరిశోధన

- అనేక పోషకాలు- డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు ఔషధం
- నాగార్జున వర్సిటీ ప్రొఫెసర్ పివి కృష్ణకు పేటెంట్

కృష్ణను అభినందిస్తున్న విసి, తదితరులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

గోదావరిలో లభించే పులస చేపలో ఉండే పోషక పదార్థాలపై చేసిన పరిశోధనలకుగానూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి.వి.కృష్ణ పేటెంట్ హక్కు లభించింది. ఈ మేరకు చెన్నైలోని భారత ప్రభుత్వ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పేటెంట్ కార్యాలయం నుంచి ఆయనకు ధ్రువపత్రం అందింది. ఈ సందర్భంగా వర్సిటీలో పి.వి కృష్ణను ఉపకులపతి ఆచార్య కె. గంగాధరరావు సన్మానం చేశారు. ఇటువంటి పరిశోధనలు నిరంతరం కొనసాగించి యూనివర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని ఉపకులపతి కోరారు. కృష్ణ మాట్లాడుతూ.. పులస చేపలో ప్రొటీన్లు, సాచ్యూరేటెడ్, అన్సాచ్యూరేటెడ్ ఆమ్లాలతో అతి ముఖ్యమైన డోకోసహెక్సయినోయిక్ (డిహెచ్ఎ), ఐకోసపెంటయినోయిక్ (ఇపిఎ) ఆమ్లాల మీద పరిశోధన చేసినట్లు తెలిపారు. పులస చేప బంగాళాఖాతం నుంచి గౌతమి, వశిష్ట పాయల ద్వారా గోదావరిలో ప్రవేశించి ధవళేశ్వరం చేరుకుంటుందన్నారు. ఇక్కడ ఈ చేప తన రంగు మార్చుకుని తెల్లగా ప్రకాశిస్తుందని, తరువాత అనేక పోషక విలువలతో కూడిన మార్పులు చెందుతుందని తెలిపారు. డయాబెటిక్ వ్యాధిగ్రస్తులకు ఈ చేప ఒక ఔషధంగా పనిచేస్తుందని, ఎలుకల మీద చేసిన పరిశోధనల్లో ఈ విషయం తేలిందన్నారు. ప్రస్తుతం ఉన్న కాలుష్యం వల్ల గోదావరి నది ముఖద్వారంలో వీటి సంఖ్య క్రమంగా తగ్గిపోతుందని, ఇన్ని ఔషధ గుణాలున్న ఈ చేపను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆచార్య కె రత్న షీలామణి మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా 130 దేశ, విదేశీ జర్నల్స్‌లో పివి కృష్ణ పరిశోధనలు ప్రచురించారని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో ఆక్వా, ఫిషరీసైన్స్ మీద పరిశోధన చేసిన 33 మంది విద్యార్థులు పిహెచ్‌డి పూర్తి చేశారు.

అన్ని ప్రయివేటు ఆస్తులూ సమాజ వనరులు కాదు

- సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు

న్యూఢిల్లీ : రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(బి) ప్రకారం అన్ని ప్రైవేటు ఆస్తులూ కమ్యూనిటీ భౌతిక వనరులు కావని, రాజ్యం వాటిని సమానంగా పంచాలని సుప్రీం కోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. ఉమ్మడి ప్రయోజనాల కోసం పంపిణీ చేసేందుకు అన్ని రకాల ప్రయివేటు వనరులనూ స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి లేదని సుప్రీం తేల్చి చెప్పింది. ప్రయివేటు ఆస్తులపై ప్రభుత్వాలకు ఉన్న హక్కుల పరిధిని విపులీకరిస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీం ధర్మాసనం 7:2 మెజారిటీతో తీర్పు వెలువరించింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును చదివి వినిపించారు. రాజ్యాంగంలోని 39 (బి) అధికరణ ప్రకారం ప్రైవేటు యాజమాన్యంలోని వనరులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోజాలదని ఆయన తెలిపారు. దీనిపై గతంలో జస్టిస్ కృష్ణయ్యర్ బెంచ్ ఇచ్చిన తీర్పును విస్తృత ధర్మాసనం తోసిపుచ్చింది. ఆ తీర్పు నిర్దిష్ట భావజాలానికి లోబడిందని వ్యాఖ్యానించింది. ఆర్టికల్ 39 (బి) ప్రకారం ప్రయివేటు ఆస్తులను సమాజ వనరులుగా పరిగణించవచ్చునా? వాటిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకోవచ్చా? అనే న్యాయపరమైన సందేహాలపై చంద్రచూడ్ సహా ఏడుగురు న్యాయమూర్తులు ఏకాభిప్రాయంతో తీర్పు వెలువరించారు. ఉమ్మడి ప్రయోజనాల కోసం అన్ని రకాల ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవచ్చునంటూ గతంలో వెలువడిన తీర్పులను వారు తోసిపుచ్చారు. భౌతిక అవసరాల పేరిట ఒక వ్యక్తికి చెందిన ప్రయివేటు వనరులను కమ్యూనిటీ మెటీరియల్ రిసోర్స్‌గా పరిగణించరాదని, వనరుల స్వభావం, వాటి లక్షణాలు, సమాజానికి ఏ మేరకు ఉపయోగపడతాయి, వనరుల కొరత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, బివి నాగరత్న, సుధాన్షు ధూలియా, జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రా, రాజేష్ బిందాల్, సతీష్ చంద్ర శర్మ, అగస్టీన్ జార్జ్ మసిహ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పు ఇచ్చింది. '1960, 1970 దశకాలలో సోషలిస్ట్ సంస్కరణలు, విధానాల వైపు పయనం సాగింది. సరళీకరణ కాలంలో మార్కెట్ ఆధారిత సంస్కరణలు చేపట్టారు. అయితే ఈ రోజు ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ పెట్టుబడుల నుండి ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడుల వైపు మళ్లింది. ఈ రెండూ సహజీవనం చేస్తున్నాయి' అని చంద్రచూడ్ చెప్పారు. రాజ్యాంగాన్ని రచించిన వారు భవిష్యత్ ప్రభుత్వాల సామాజిక నిర్మాణం, ఆర్థిక విధానాల కోసం నిర్దిష్ట రూపం ఏదీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. కాగా మెజారిటీ తీర్పుతో జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియా విభేదించారు.

జస్టిస్ కృష్ణయ్యర్‌పై విమర్శలు సరికాదు

- జస్టిస్ నాగరత్న, జస్టిస్ ధూలియా అభ్యంతరం

ప్రైవేటు ఆస్తులన్నీ సమాజ వనరులు కాబోవంటూ సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం మెజారిటీ తీర్పు ఇచ్చిన సందర్భంగా జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్ గురించి ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆ బెంచ్‌కు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ బి.నాగరత్న, జస్టిస్ సుధాంసు ధూలియా అభ్యంతరం వ్యక్తం చేశారు.

జస్టిస్ అయ్యర్ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి. ఆయన మానవతావాదం, క్రిమినల్ జస్టిస్‌లో సంస్కరణలు గమనిస్తే ఆయనొక లెజెండ్ అని స్పష్టమవుతుంది. 'బెయిల్ అనేది ఒక రూల్, జైలు అనేది మినహాయింపు' అంటూ ఆయన చేసిన వ్యాఖ్య ఇప్పటికీ సుప్రీం కోర్టు తీర్పుల సందర్భంగా విరివిగా ఉపయోగిస్తూ వుంటారు.

"కృష్ణయ్యర్ సిద్ధాంతం రాజ్యాంగం యొక్క స్థూలమైన, వెసులుబాటుతో కూడిన స్ఫూర్తికి అపచారం చేస్తోంది." అని ప్రతిపాదిత తీర్పు సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యల గురించి జస్టిస్ నాగరత్న, జస్టిస్ సుధాంశు ధూలియా విడివిడిగా తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తొమ్మిది మంది సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ప్రకటించిన తీర్పులో, సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో ఈ 'డిస్ సర్వీస్ (అపచారం)' వ్యాఖ్య లేదు. అయితే, చీఫ్ జస్టిస్ రూపొందించిన, ప్రచురితమైన తీర్పులో కృష్ణయ్యర్ సిద్ధాంతాన్ని ప్రస్తావించారు. ఆర్థిక, సామాజిక విధాన ప్రాధాన్యతను వివరించడానికి సంబంధించి ఈ ప్రస్తావన వచ్చింది. కోర్టులు ఆర్థిక విధాన డొమైన్‌లోకి ప్రవేశించరాదని చీఫ్ జస్టిస్ తన తుది అభిప్రాయంలో పేర్కొన్నారు.

సాధారణంగా ముసాయిదా అభిప్రాయాలన్నీ బెంచ్ సభ్యుల్లోనే చెలామణి అవుతూ వుంటాయి. కానీ ప్రతిపాదిత తీర్పు నుండి న్యాయమూర్తులు ఉటంకించడమనేది చాలా అరుదుగా జరుగుతూ వుంటుంది. భావితరాల న్యాయమూర్తులు తమ కాలానికి అనుగుణమైన దృష్టిని కోల్పోరాదని జస్టిస్ నాగరత్న అభిప్రాయపడ్డారు. జస్టిస్ కృష్ణయ్యర్ వంటి న్యాయమూర్తులు తమ కాలంలో అప్పటి ప్రభుత్వాలు అనుసరించిన సామాజిక, ఆర్థిక విధానాలను అనుసరించి తమ విధులను నిర్వర్తించారని పేర్కొన్నారు.

బెంచ్ ఇచ్చిన తీర్పుకు అసమ్మతి తెలిపిన న్యాయమూర్తి జస్టిస్ ధూలియా ప్రతిపాదిత తీర్పులో కృష్ణయ్యర్ గురించి చేసిన విమర్శను నివారించి వుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. బలమైన మానవతా విలువలు, సిద్ధాంతాలు, సమానత్వం, పారదర్శకత ప్రాతిపదికన కృష్ణయ్యర్ సిద్ధాంతం వుంది. క్లిష్టమైన సమయాల్లో మా బాటను ప్రకాశవంతం చేసే సిద్ధాంతం అది అని ఆయన పేర్కొన్నారు. కేవలం వారి మేధస్సుతోనే కృష్ణయ్యర్ వంటి మహానుభావులు ప్రముఖులు కాలేదని, ప్రజల పట్ల వారికి గల సహానుభూతే వారిని అంతటివారిని చేసిందని వ్యాఖ్యానించారు. వారి న్యాయ సిద్ధాంతాల్లో మానవుడే కీలకమని పేర్కొన్నారు.

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఇండియా వేదిక నాయకులు

జార్ఖండ్‌లో ఏడు గ్యారంటీలు

- రూ.450కే గ్యాస్, రూ.15 లక్షల బీమా, మహిళలకు రూ.2500
- ఇండియా బ్లాక్ మేనిఫెస్టో విడుదల

రాంచీ : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఇండియా వేదిక తన మేనిఫెస్టోను విడుదల చేసింది. రూ.450కే గ్యాస్ సిలిండర్, రూ.15 లక్షల వరకూ హెల్త్ కవర్, మహిళలకు నెలకు రూ.2,500, ఏడు కిలోలకు రేషన్ బియ్యం పెంపుదలతో సహా మొత్తం ఏడు హామీలను ఇచ్చింది. మేనిఫెస్టోను ఇండియా వేదికలోని పార్టీలు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, జెఎంఎం నాయకులు, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, సిపిఎం, ఆర్‌జెడి నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ 'మేం ఏ హామీల గురించి మాట్లాడినా వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విమర్శలు గుప్పిస్తారు. మోడీ రాష్ట్రానికి వచ్చి నా పేరు చెప్పి కాంగ్రెస్ హామీలకు విశ్వసనీయత లేదని విమర్శిస్తారు. కాంగ్రెస్ తన హామీలను నెరవేరుస్తుంది. మోడీ హామీలు ఎప్పటికీ నెరవేరవు' అని అన్నారు. 81 స్థానాలు ఉన్న జార్ఖండ్ అసెంబ్లీకు ఈ నెల 13, 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. ఈ నెల 23 ఫలితాలను వెల్లడించనున్నారు.

సోరెన్ హెలికాప్టర్ టేకాఫ్‌కు అనుమతిలో జాప్యం
రాష్ట్రపతి జోక్యం కోరిన జెఎంఎం

జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టేకాఫ్‌కు అనుమతి ఇవ్వడంలో దాదాపు గంటన్నరపాటు జాప్యం చేయడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకోవాలని జెఎంఎం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్రపతికి లేఖ రాసింది. సోమవారం రాష్ట్రంలోని గర్వా చైబసల్లో మోడీ పర్యటన సందర్భంగా 90 కిలోమీటర్ల దూరంలో సోరెన్ హెలికాప్టర్ టేకాఫ్‌కు గంటన్నర పాటు అనుమతి ఇవ్వలేదని లేఖలో జెఎంఎం పేర్కొంది.

చైనాలో మయన్మార్ సైనిక పాలకుడి పర్యటన

బ్యాంకాక్ : మయన్మార్ మిలటరీ ప్రభుత్వ అధ్యక్షుడు జనరల్ మిన్ ఆంగ్ హ్లేయింగ్ మొదటిసారిగా చైనాలో అధికారికంగా పర్యటిస్తున్నారు. మంగళవారం ఉదయం ఆయన రాజధాని నెపిటా నుండి బయలుదేరి వెళ్లారు. ఎన్నికైన ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వం నుండి 2021 ఫిబ్రవరిలో అధికారాన్ని ఆర్మీ హస్తగతం చేసుకున్న తర్వాత తొలిసారిగా పొరుగు దేశమైన చైనాలో జనరల్ మిన్ ఆంగ్ పర్యటిస్తున్నారు.

యుపి 'మదరసా' చట్టానికి సుప్రీం సమర్థన

న్యూఢిల్లీ : మదరసాల విద్యను నియంత్రించే ఉత్తరప్రదేశ్ మదరసా ఎడ్యుకేషన్ బోర్డ్ చట్టం చెల్లుబాటును సుప్రీంకోర్టు మంగళవారం సమర్థించింది. 2004 ఉత్తరప్రదేశ్ మదరసా ఎడ్యుకేషన్ బోర్డ్ యాక్ట్ లౌకికవాద సూత్రాలను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుని సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేసింది. మతపరమైన బోధనపై చారిత్రాత్మకంగా, సాంస్కృతికంగా భారతదేశంలో ఎన్నడూ ఆంక్షలు లేవని సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలో ఆర్టికల్ 23 మతపరమైన బోధనను గుర్తించిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను (మదరసాలలో) నియంత్రించగలదని, విద్యా ప్రమాణాలకు సంబంధించిన నిబంధనలు మదరసాల పరిపాలనలో జోక్యం చేసుకోవని ధర్మాసనం పేర్కొంది. మదరసాలలో విద్యా ప్రమాణాలను క్రమబద్ధీకరించేటప్పుడు, విద్యాసంస్థలను స్థాపించి నిర్వహించే మైనారిటీ కమ్యూనిటీ హక్కును ప్రభుత్వం ఉల్లంఘించదని సుప్రీంకోర్టు తెలిపింది.

వక్ఫ్ జెపిసి చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు

- స్పీకర్‌తో భేటీలో ప్రతిపక్ష సభ్యుల ఫిర్యాదు

జెపిసిలోని ప్రతిపక్ష సభ్యులు

న్యూఢిల్లీ : వక్ఫ్ బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) చైర్మన్, బిజెపి ఎంపి జగదాంబికా పాల్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ జెపిసిలోని ప్రతిపక్ష సభ్యులు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం ఫిర్యాదు చేశారు. స్పీకర్‌ను కలిసి మాట్లాడిన తర్వాత ఆప్ ఎంపి సంజయ్ సింగ్, తృణమూల్ ఎంపి కల్యాణ్ బెనర్జీ, డిఎంకె ఎంపి ఎ.రాజా విలేకర్లతో మాట్లాడారు. తాము చెప్పినదంతా స్పీకర్ చాలా ఓపికగా విన్నారని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. తాము చెప్పిన అంశాలను స్పీకర్ పరిశీలిస్తామని హామీ ఇచ్చినందున జెపిసి సమావేశాలకు తాము హాజరవుతూనే వుంటామని వారు చెప్పారు. తమతోపాటు కాంగ్రెస్ సభ్యులు మహ్మద్ జావేద్, ఇమ్రాన్ మసూద్, ఎఐఎంఐఎం సభ్యుడు అసదుద్దీన్ ఒవైసి సంతకాలు చేసిన సంయుక్త మెమోరాండాన్ని ఎంపీలు స్పీకర్‌కు అందజేశారు. సభ్యులను సంప్రదించకుండానే సమావేశాల తేదీలను నిర్ణయిస్తారని, సాక్షుల సాక్ష్యాధారాలను పరిశీలించేందుకు తమకు అసలు సమయం ఇవ్వడం లేదని వారు చెప్పారు. తమను పూర్తిగా పక్కకుబెడుతున్నందున ప్యానెల్ నుండి తాము దూరమవుతున్నామని చెప్పారు. ఛైర్మన్ పక్షపాత, ఏకపక్ష ధోరణి నేపథ్యంలో... అనేక అంశాలపై ప్రతిపక్ష సభ్యులు తరచుగా నిరసనలు వ్యక్తం చేయడంతో కమిటీ సమావేశాలు వాడిగా వేడిగా, గందరగోళంగా తయారవుతున్నాయి.

ఎస్‌ఐని చంపేసిన గుజరాత్ లిక్కర్ మాఫియా

గాంధీనగర్ : గుజరాత్‌లో లిక్కర్ మాఫియా రెచ్చిపోయింది. అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిని ఆపేందుకు యత్నించిన ఒక ఎస్‌ఐని దారుణంగాహత్య చేసింది. ఈ ఘటన సురేంద్రనగర్ జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున 2:30 గంటల సమయంలో సంభవించింది. పోలీసు అధికారులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం అక్రమంగా మద్యం సరఫరా అవుతుందనే పక్కా సమాచారంతో దాసడ-పట్టి రహదారిపై కథాడ గ్రామ సమీపంలో రాష్ట్ర మానిటరింగ్ సెల్ (ఎస్ఎంసి) సభ్యులు, ఎస్ఐ జెఎం పఠాన్ తన బృందంతో కాపు కాసారు. మద్యం రవాణా చేస్తున్న ఎస్‌యువిని అడ్డుకునేందుకు బారికేడ్లతో రోడ్‌బ్లాక్ కూడా చేశారు. ఎస్‌యువి, తన ట్రైలర్‌తో పాటు వీటిని ఢీకొట్టుకుని ముందుకు దూసుకొచ్చింది. దీంతో ఎస్‌యువిని అడ్డుకునే ప్రయత్నం చేశారు పఠాన్. దాని హెడ్‌లైట్ల కాంతికి పఠాన్ కళ్లుమూసుకున్నాయి. దీని వలన పఠాన్ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి ట్రాలర్ వెనుక భాగాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో పఠాన్ తలకు బలమైన గాయమైంది. వెంటనే ఆయన్ను సమీపంలో ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. అప్పటికే పఠాన్ మరణించినట్లు వైద్యులు చెప్పారు. ఎస్ఐ జెఎం పఠాన్ ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ రాష్ట్ర హోం శాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : "చోలా క్రెస్ట్", సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.
దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వబడింది, **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** తీసుకున్న దాన్ని ఇకపై చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా ఇక్కడ సూచించబడుతుంది. తాకట్టు ఆస్తులు **"ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే"** మరియు **"ఎక్కడ ఉన్నాయో అక్కడే"** పద్ధతిలో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము వెబ్‌సైట్ **https://bankauctions.in/** ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఖాతా సంఖ్య మరియు రుణ గ్రహీత, సహ రుణ గ్రహీత, తనఖాదారుల పేర్లు	బకాయి మొత్తం	స్థిరాస్తి (సెక్యూర్డ్ అసెట్) వివరణ	రిజర్వు ధర/ ఇఎమ్‌డి/ బిడ్ ఇంక్రిమెంటల్ మొత్తం
లోన్ ఎకౌంట్ నం.లు : **TL01BZA00000042833** **1. మెసెర్స్. శ్రీ మణికంఠ సీ ఫుడ్స్ (రుణగ్రహీత),** డో.నం.5-30-128/1, మస్జిద్ రోడ్డు, రేపల్లి గ్రామం, రేపల్లి మండలం, గుంటూరు-522 265. **2. శ్రీ పీత శ్రీనివాసరావు (సహ రుణగ్రహీత), 3. శ్రీమతి పీత కనకదుర్గా (సహ రుణగ్రహీత)** **ఇరువురి నివాసం :** నం.7, మొల్లగుంట, చోడాయపాలెం, గుంటూరు-522 264.	Rs. 1,07,81,874/- as on 04.11.2024	బాపట్ల జిల్లా మరియు రేపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, రేపల్లి మున్సిపల్, 5వ వార్డు, 30వ బ్లాక్ వద్ద ఉన్న మూల్యాంకనం నం.1026009029, బేరింగ్ డో.నం. 5-30-128/1, రేపల్లి యొక్క డో.నం.1/6 మరియు 1/7 లోని స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ మరియు భవనం కొలిచే పరిధి 249 చ.గ.లు. లేదా 209.16 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం (గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 1340 చ.అ.లు. మరియు ఒకటవ అంతస్తు ప్లింత్ ఏరియా 1340 చ.అ.లు.) తో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : ఉత్తరం : బొర్ర మాధవరావు ఆస్తి 64.2 అ.లు., దక్షిణం : మునగల యోగవెంకట శివ ప్రసాద్ ఆస్తి 60.8 అ.లు., తూర్పు : కొల్లి పావని 36 అ.లు. మరియు పడమర : రోడ్డు 36 అ.లు.	Rs. 1,10,00,000/- Rs. 11,00,000/- Rs. 1,00,000/-

ఇవేలం తేది మరియు సమయం : 12.12.2024 ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ చివరి తేది : 10.12.2024 (సా. 5.30 గం.ల వరకు) ఆస్తి తనిఖీ తేది : అపాయింట్‌మెంట్ ప్రకారం

1. ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ వెబ్‌సైట్ **https://bankauctions.in/ & www.foreclosureindia.com** ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, **కాబోయే బిడ్డర్లు మెసెర్స్. 4 క్లోజర్ ని సంప్రదించవచ్చు (సంప్రదించాల్సిన వ్యక్తి : జయ ప్రకాష్, ఫోన్ నెం. 8142000064, ఇ మెయిల్ prakash@bankauctions.in)**
2. ఇ-వేలంలో పాల్గొనడానికి నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం **https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction-notices** ని లేదా **శ్రీ మురళీమోహన్ - ఫోన్ : 9360662347/శ్రీ షేక్ హుస్సేన్ బాషా- ఫోన్ : 9885543145** దయచేసి సంప్రదించండి.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ : 06.11.2024, ప్రదేశం : చెన్నై **అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** అస్సెట్ రికవరీ బ్రాంచి విజయవాడ, యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ శ్రీ సాయి రత్న ఎంటర్‌ప్రైజెస్, ఫాల్ జి బ్రిక్స్ ఇండస్ట్రీ, ప్రొ॥ శ్రీమతి పులివర్తి అనురాధ,** భర్త : రత్నబాబు, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా - 522406. **తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి పులివర్తి అనురాధ,** భర్త : రత్న బాబు, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా - 522406. **2) శ్రీ పులివర్తి రత్నబాబు,** తండ్రి : వెంకట స్వామి, డి.నెం. 11/6/96/2, వైష్ణవి నగర్, సాగర్ కెనాల్ దగ్గర, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా - 522406. **3) శ్రీమతి పులివర్తి అనురాధ,** భర్త : రత్నబాబు, డి.నెం. 2-167, పెదకూరపాడు, గుంటూరు - 522402. **4) శ్రీ పులివర్తి రత్నబాబు,** తండ్రి : వెంకటస్వామి, డి.నెం. 2-167, పెదకూరపాడు, గుంటూరు - 522402 వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 24-01-2023 నాటికి **రూ. 2,64,99,202.95/- (అక్షరాలా రెండు కోట్ల అరవై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల రెండు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 30-01-2023 న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారము **తేది. 02-11-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 2,64,99,202.95/- (అక్షరాలా రెండు కోట్ల అరవై నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల రెండు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

తనఖాపెట్టబడిన ఆస్తుల వివరాలు క్రింద వివరించబడ్డాయి :
ప్రొప్రయిటర్ : శ్రీ పి. రత్నబాబు : 1) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.04 1/2 సెంట్లు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1సి1 వద్ద ఎకరా 0.23 సెంట్లు మొత్తం రెండు నెంబర్లు కలిపి ఎకరా 0.27 1/2 సెంట్లు లేదా 1331 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం డి.నెం. 8-1ఎ3ఎ వద్ద 1331 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ కమర్షియల్ స్థలము. (అనగా తహసీల్దార్ సర్టిఫికేట్ ప్రకారం స్పెషల్ రిజిస్టర్డ్. నెం. 683/2014 ప్రకారం) **హద్దులు : తూర్పు :** తిప్పబోయిన చిన్నమ్మ గారిస్థలము, **పడమర :** పులివర్తి అనురాధ గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** కడియం పెద్దఅబ్బాయి గారి స్థలము.
2) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.02 సెంట్లు లేదా 96.8 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : పులివర్తి రత్నబాబు గారి స్థలము, పడమర : తమ్ముల రంగమ్మ గారి స్థలము, ఉత్తరం : గుంటూరు-మాచర్ల రోడ్డు, దక్షిణం : ఎన్.ఎస్.పి. బోడి కెనాల్ స్థలము.
3) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద 80.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పులివర్తి తులసీబాయమ్మ గారి స్థలము, **పడమర :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. బోడి కెనాల్ స్థలము.
4) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద 80.50 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **పడమర :** తుమ్మల రంగమ్మ గారి స్థలము, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** ఎన్.ఎస్.పి. బోడి కెనాల్ స్థలము. పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/1, వైష్ణవి నగర్, ఇందిర ప్రియదర్శిని ఐటిఐ ఇనిస్టిట్యూట్ ఎదురుగా, డి.నెం. 8, 8/1ఎ, 8/1ఎ3ఎ వద్ద మొత్తం విస్తీర్ణం 1588.63 చ॥గ॥ల విస్తీర్ణంలోని కమర్షియల్ ఖాళీ స్థలము.
5) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8, రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1బి1 వద్ద 175 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మరియు ఆర్‌సిసి రూఫ్డ్ ఇల్లు. **హద్దులు : తూర్పు :** 24 అ॥ వెడల్పు బజారు, **పడమర :** పులివర్తి రత్నబాబు గారి స్థలము, **ఉత్తరం :** అంకమ్మ రావు గారి స్థలము, **దక్షిణం :** తిప్పబోయిన చిన్నమ్మ గారి స్థలము.
ప్రొప్రయిటర్ : శ్రీమతి పి. అనురాధ : 1) పులివర్తి రత్నబాబు గారి పేరిట సత్తెనపల్లి టౌన్, సమీప డోర్ నెం. 11-6-96/2, వైష్ణవి నగర్, సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1ఎ వద్ద ఎకరా 0.04 1/2 సెంట్లు, వడ్డవల్లి గ్రామం, డి.నెం. 8-1ఎ1సి1 వద్ద ఎకరా 0.23 సెంట్లు మొత్తం రెండు నెంబర్లు కలిపి ఎకరా 0.27 1/2 సెంట్లు లేదా 1331 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. రెవిన్యూ రికార్డ్స్ తరువాత సబ్ డివిజన్ ప్రకారం డి.నెం. 8-1ఎ వద్ద 1331 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ కమర్షియల్ స్థలము. (అనగా తహసీల్దార్ సర్టిఫికేట్ ప్రకారం స్పెషల్ రిజిస్టర్డ్. నెం. 683/2014 ప్రకారం) **హద్దులు : తూర్పు :** తిప్పబోయిన చిన్నమ్మ గారిస్థలము, **పడమర :** ఫిరోజి గుడి భూమి, **ఉత్తరం :** గుంటూరు-మాచర్ల రోడ్డు, **దక్షిణం :** కడియం పెద్దఅబ్బాయి గారి స్థలము.
గమనిక : ది. 29-04-2023 నాటి మునుపటి స్వాధీనం నోటీసు అని దయచేసి గమనించగలరు. పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ఉపసంహరించబడుతుంది.
తేది : 02-11-2024 **అధీకృత అధికారి,**
స్థలం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి**

గత 24గంటల్లో 33మంది మృతి

- గాజా కమల్ అద్వాన్ ఆస్పత్రిపై ఆగని దాడులు
- లెబనాన్‌లో 16మంది మృతి
- తుడిచిపెట్టుకుపోయిన 37 లెబనాన్ పట్టణాలు

గాజా/ బీరుట్ : గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ సాగిస్తున్న క్రూరమైన దాడుల్లో గత 24 గంటల్లో 33మంది మరణించారు. మరో 86మంది గాయపడ్డారు. ప్రధానంగా ఉత్తర గాజాలోని బెయిట్ లాహియా పట్టణంలో 20మంది చనిపోయారు. ఆ ప్రాంతంలో పాక్షికంగా పనిచేస్తున్న కమల్ అద్వాన్ ఆస్పత్రిపై మళ్లీ దాడులు జరిగాయి. ఇప్పటికే నీరు, మందులు లేకుండా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న ఆస్పత్రిలో పిల్లల వార్డుపై ఇజ్రాయిల్ జెట్‌లు, డ్రోన్‌లతో దాడి జరిపిందని, వైద్య సిబ్బంది, రోగులు కూడా తీవ్రంగా గాయపడ్డారని ఆస్పత్రి డైరెక్టర్ ఈద్ సాబా తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి పై అంతస్తులు బాగా దెబ్బతిన్నాయని, గాయపడిన వారిలో నవజాత శిశువులు కూడా వున్నారని ఆయన తెలిపారు. ఆస్పత్రిపై వరుసగా రెండు రోజుల నుండి దాడులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ దాడుల్లో గాజా నగరంలో నలుగురు, సెంట్రల్ ఏరియాలో ఆరుగురు, ఖాన్ యూనిస్ నగరంలో ముగ్గురు చనిపోయారు. ఇప్పటివరకు గాజావ్యాప్తంగా మొత్తం 43,391మంది మరణించగా, 1,02,347మంది గాయపడ్డారు. బెయిట్ లాహియాలో జరిగిన దాడుల్లో 13మంది చిన్నారులు మరణించారు. ఆ ప్రాంతం నుండి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ అయిన నేపథ్యంలో దాడులు జరిగాయి.

మరోవైపు లెబనాన్‌పై కొనసాగుతున్న దాడుల్లో సోమవారం 16మంది మరణించగా, 90మంది గాయపడ్డారు. టైర్, బింట్ జెబియల్ జిల్లాల్లోని గ్రామాలపై దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు లెబనాన్‌లో 3,002మంది మరణించారు. 13,492మంది గాయపడ్డారు. ఈ దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో 37 పట్టణాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని లెబనాన్ జాతీయ వార్తా సంస్థ తెలిపింది. 40వేలకు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని పేర్కొంది.

గాజాకు యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ అందించే సాయం నిలిచిపోతే అక్కడ వున్న ప్రజలు కరువు కాటకాలతో అలమటించిపోతారని ఆ సంస్థ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ జూలియట్ టూమా హెచ్చరించారు.

గిరిజనులను ఎందుకు మినహాయించారు?

- అమిత్‌షా సమాధానమివ్వాలి
- సుభాషిణి అలీ డిమాండ్

న్యూఢిల్లీ : జార్ఖండ్‌లోని ఏకరూప పౌర స్మృతి (యుసిసి) నుండి గిరిజనులను ఎందుకు మినహాయించారో కేంద్రమంత్రి అమిత్‌షా సమాధానమివ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. గిరిజనుల హక్కులు, ప్రయోజనాలను కాపాడాలని కోరింది. యుసిసి అద్భుతమైన విధానం, సమస్యలను పరిష్కరించగలిగినప్పుడు, గిరిజనులను దీని నుండి ఎందుకు మినహాయించారో అమిత్‌షా సమాధానం ఇవ్వాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలి అన్నారు. "గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. వివాహం, విడాకులు, ఆస్థుల పంపకాలపై తమ సొంత చట్టాలను అమలు చేస్తుంటారు. యుసిసిని అమలు చేస్తే ..బిజెపి గిరిజనుల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వుంటుంది. మీరు హిందూ సమాజాన్ని పరిశీలిస్తే.. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వందలాది విభిన్నమైన విధానాలు కనిపిస్తుంటాయి. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల మనస్తత్వం, దళితులకు, మహిళలకు, మైనారిటీలకు, గిరిజనులకు కూడా వ్యతిరేకం. ఈ అంశాలన్నీ యుసిసిలో మనకు కనిపిస్తాయి" అని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి సంకల్ప్ పత్ర (మేనిఫెస్టో)ని విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో యుసిసిని అమలు చేస్తామని, దాని నుంచి గిరిజనులను మినహాయిస్తామని అమిత్‌షా ప్రకటించారు.

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రితో జై శంకర్ భేటీ

కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాతో భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిలకడగా వృద్ధి చెందుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యానించారు. బలమైన రాజకీయ సంబంధాలు, రక్షణ, భద్రతా సహకారం, విస్తరించిన వాణిజ్యం, లోతైన విద్యా సంబంధాల్లో ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. కాన్‌బెర్రాలో 15వ భారత్ - ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రుల చర్చల సందర్భంగా ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఇరు దేశాల పొరుగు ప్రాంతాలు, ఇండో-పసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లతో సహా అంతర్జాతీయ పరిస్థితులపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. అనంతరం ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. అనంతరం ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మాట్లాడుతూ, ఇరు దేశాల భాగస్వామ్యం మన ప్రాంత శాంతి సుస్థిరతలకు, సంక్షేమానికి కీలకమని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది భారత్‌కు 'ఫస్ట్ నేషన్స్ బిజినెస్ మిషన్'ను పంపించనున్నట్లు వాంగ్ ప్రకటించారు. విదేశాల్లో కొత్త మార్కెట్లకు, కొత్త వాణిజ్య భాగస్వామ్యాలకు ఈ మిషన్ మద్దతుగా నిలుస్తుందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పరిశుద్ధమైన ఇంధనం, వ్యవసాయం, విద్య, నైపుణ్యాలు, పర్యాటకంతో సహా పలు కీలక రంగాల్లో పరస్పరం సహకరించుకుంటామని చెప్పారు. ఆస్ట్రేలియా- భారత్ సైబర్, క్రిటికల్ టెక్నాలజీ భాగస్వామ్యం కింద ఆరు ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం నిధులు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమైన రంగాల్లో సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించినట్లు చెప్పారు.

IKF FINANCE

IKF Finance Limited
Regd. Off.: #40-1-144, Corporate Centre, M.G. Road, VIJAYAWADA – 520 010
Phone: 91-866-2474644/2474633 **Fax**: 91-866-2485755
Email: ikffinance@gmail.com **Website**: ikffinance.com **CIN**: U65992AP1991PLC012736

Statement of Unaudited Standalone Financial Results for the Quarter and Half year Ended September 30, 2024
(Regulation 52(8),read with regulation 52(4) of the listing regulations)

(Rs in Lakhs)

Sl No	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		September 30, 2024 (Unaudited)	June 30, 2024 (Unaudited)	September 30, 2023 (Unaudited)	September 30, 2024 (Unaudited)	September 30, 2023 (Unaudited)	March 31, 2024 (Audited)
1	Total Income from Operations	16131.74	13173.34	9849.05	29305.08	18705.59	43304.01
2	Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and/ or Extraordinary items#)	4,630.52	2,520.07	2,182.27	7,150.59	3,841.94	10,337.63
3	Net Profit/(Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items#)	4,630.52	2,520.07	2,182.27	7,150.59	3,841.94	10,337.63
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and/ or Extraordinary items#)	3,449.80	1,888.51	1,618.86	5,338.31	2,851.83	7,697.44
5	Total Comprehensive Income for the period [Comprising Profit/ (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	3,426.11	1,895.99	1,624.35	5,322.10	2,849.53	7,694.18
6	Paid up Equity Share Capital	7015.65	7015.65	7015.65	7015.65	7015.65	7015.65
7	Reserves (excluding Revaluation Reserve)	86372.97	82946.40	76401.95	86372.97	76401.95	81050.41
8	Securities Premium Account	45454.27	45454.27	45650.45	45454.27	45650.45	45454.27
9	Net worth	93,388.62	89,962.05	83,417.59	93,388.62	83,417.59	88,066.06
10	Paid up Debt Capital/ Outstanding Debt	330966.22	285863.71	216347.16	330966.22	216347.16	273290.99
11	Outstanding Redeemable Preference Shares	NIL	NIL	NIL	NIL	NIL	NIL
12	Debt Equity Ratio	3.54	3.18	2.59	3.54	2.59	3.10
13	Earnings Per Share(of Rs._ /- each) (for continuing and discontinued operations)						
	1. Basic:	4.92	2.69	2.46	7.61	4.33	11.32
	2. Diluted:	4.91	2.69	2.46	7.60	4.33	11.31
14	Capital Redemption Reserve	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
15	Debenture Redemption Reserve	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
16	Debt Service Coverage Ratio	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
17	Interest Service Coverage Ratio	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

Note
a) The above is an extract of the detailed format of quarterly/annual financial results filed with the Stock Exchange(s) under regulation 52 of the Listing Regulations. The full format of the quarterly/ annual financial results is available on the websites of the Stock Exchange(s) and the listed entity www.bseindia.com and www.ikffinance.com
b) For the other line items referred in regulation 52(4) of the Listing Regulations, pertinent disclosures have been made to the Stock Exchange(s) (BSE Ltd) and can be accessed on the URL www.bseindia.com
c) The impact on net profit/loss, total comprehensive income or any other relevant financial item(s) due to change(s) in accounting policies shall be disclosed by means of a footnote.

For and on behalf of the Board of Directors
Vasumathi Devi Koganti
SD/-
Managing Director

Place : Hyderabad
Date : November 05, 2024

మీకోసం

టమాటాలు ఎక్కువ రోజులు తాజాగా ఉండాలంటే, ఒకదానికొకటి తగలకుండా నిల్వ చేసుకోవాలి.

జీవన సౌరభం

ప్రతి అవకాశంలోనూ కొన్ని అడ్డంకులు, ప్రతి అడ్డంకి వెనుకా కొన్ని అవకాశాలు ఉంటాయి.

మిత్రులు-శత్రువులు

మంచి మాట్లాడితే అవుతారు మిత్రులు
చెడుగా మాట్లాడితే అవుతారు శత్రువులు
మంచి దారి పట్టించేది మిత్రులు
చెడు దారి పట్టించేది శత్రువులు
మనతో గొడవలు పెట్టుకునేది శత్రువులు
మన గొడవలను పరిష్కరించేది మిత్రులు
అసూయ పడేది శత్రువులు
ప్రోత్సహించేది మిత్రులు
చీకటి లాగా ఉంటాడు శత్రువు
వెలుగు లాగా ఉంటాడు మిత్రుడు
కష్టాన్ని పంచుకునేది మిత్రులు
అమావాస్యలా కమ్మేస్తుంది శత్రుత్వం
పౌర్ణమిలా దారి చూపుతుంది మిత్రత్వం
మంచిగా మాట్లాడితే శత్రువులు కూడా అవుతారు మిత్రులు
కలిసిమెలిసి ఉంటే కలదు సుఖం
జాతులు వేరైనా, మతములు వేరైనా మనమంతా మిత్రులం..

– ఎస్‌కె.అజీరా, 9వ తరగతి,
కెవిఎన్‌ఎల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,
శీలంవారి పల్లి, ప్రకాశం జిల్లా.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

పి.నేహా,
10వ తరగతి,
అరవింద మోడల్ స్కూల్,
మంగళగిరి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గౌరవంగా జీవించాలని..

గౌరవం లేని జీవితాలు వారివి. గుమ్మం దాటి బయటికి రాని బతుకులు. బతికినంతకాలం జీవచ్ఛవాల్లా జీవించాల్సిందే. అట్లాంటి వారికి బతుకుమీద ఆశ కల్పిస్తూ, సమాజంలో గౌరవం కల్పించే వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. అలాంటివారిలో ఒకరే బీహార్‌కి చెందిన గోపాల్ కుషాహ్వా. ముజఫర్‌పూర్ జిల్లా చతుర్భుజస్తాన్ రెడ్‌లైట్ ఏరియా ముఖచిత్రాన్ని మార్చేందుకు ఆయన ఓ చిన్న ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం ఆ ప్రాంతంలోని సెక్స్‌వర్కర్లతో వంటలు వండించి ఆన్‌లైన్‌లో విక్రయానికి పెట్టారు. ఈ ప్రయత్నంలో ప్రస్తుతం ఆయనకు తోడుగా నిలిచింది తక్కువమందే కావచ్చు. కానీ ఈ చొరవ ఖచ్చితంగా ఒక మంచి మార్పునకు దారి తీస్తుంది.

'చంపారన్ హండీ మటన్' (మట్టి కుండలో మటన్) పేరు బీహార్ ప్రాంతంలో ప్రసిద్ధ వంటకం. గోపాల్ దీనికి ప్రొప్రయిటర్. ఈ వంటకం తయారుచేయడంలో ముజఫర్‌పూర్ రెడ్ లైట్ ఏరియాలోని ఓ పది మంది సెక్స్‌వర్కర్లకు ఆయన శిక్షణ ఇచ్చారు. ఒక నెల వంటకు కావాల్సిన సామగ్రినంతా ఉచితంగా పంపిణీ చేశారు. జూలీ, సోనీ, గుడియా, చందా, రెహనా తదితరులు ఈ వంటలో శిక్షణ తీసుకున్నారు. 'మేము ఇప్పటి వరకు మురికి జీవితం అనుభవించాం. ఇకనైనా మంచిగా ఉందామనుకుంటున్నాం. మా గతాన్ని వదిలేసే అద్భుత అవకాశం ఇది' అంటోంది జూలీ. 'బతుకు తెరువు కోసం మాకు అవకాశాలు ఎవరూ ఇవ్వరు. కానీ మేము అనుక్షణం ఇందులో నుండి బయటికి రావాలనుకుంటాం. మా బిడ్డల భవిష్యత్తునైనా మార్చాలనుకుంటున్నాం. ఈ చీకటి, మురికి ప్రపంచం నుండి మేమంతా బయటపడాలి' అంటోంది గుడియా.

ఆన్‌లైన్ విక్రయాలను పర్యవేక్షిస్తున్న చందా ఈ అవకాశం గురించి ఇలా చెబుతోంది. 'మా వయసు వారు ఎంతోమంది మనుగడ కోసం ప్రత్యామ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు. ఈ మురికి నుండి తమను తాము విముక్తి చేసుకోవాలనుకుంటున్నారు' అంటోంది.

ఇంతమంది జీవితాలను వెలుగుల వైపు నడిపిస్తున్న గోపాల్ కృషికి అధికారుల నుండి, సామాజిక కార్యకర్తల నుండి ఎన్నో ప్రశంసలు అందుతున్నాయి. ఈ ప్రాంతంలోని మహిళలు, పిల్లలు కోరినట్లైతే ముజఫర్‌పూర్ టౌన్‌లోనైనా మరే ఇతర ప్రాంతంలోనైనా విడిగా షాపులను కూడా ప్రారంభిస్తానని గోపాల్ చెబుతున్నారు.

మానవహక్కుల కమిషన్ అడ్వైజరీ గ్రూపు సభ్యురాలు, సెక్స్ వర్కర్ కుమార్తె నజీమా కూడా గోపాలన్ ప్రయత్నాన్ని అభినందిస్తున్నారు. షాపుల అనుమతి కోసం అధికారులతో తాను మాట్లాడుతానని చెబుతున్నారు. 'గోపాలన్ కృషి ఎంతో గొప్పది. ఎన్నో తరాలు ఇక్కడే దుర్భర జీవితాలను అనుభవించాయి. పాత ఆచారాలకు స్వస్తి చెప్పి, తమ కాళ్ల మీద తాము నిలబడే అవకాశాలను కల్పించడానికి గోపాల్ లాంటి వారు ఇంకా ఎంతోమంది ముందుకురావాలి' అంటున్నారు.

చతుర్భుజస్తాన్ రెడ్‌లైట్ ఏరియాలో మొత్తం 1000 మంది జనాభా ఉంటారు. వీరిలో ఎక్కువశాతం మంది డ్యాన్స్, పెళ్లి, ఫంక్షన్ వంటి ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇప్పుడు వీరిలో కొంతమంది 'చంపారన్ హండీ మటన్' వంటలో భాగమయ్యారు. ఈ కార్యక్రమాన్ని డాక్యుమెంటరీ రూపంలో తీసుకొస్తున్న వివేక్ కుమార్ కూడా దీనిపై స్పందించారు. 'అనాదిగా పాతుకుపోయిన ఈ ఆచారానికి కట్టుబడి ఇప్పటికీ కొంతమంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అలాంటి వారికి బతుకుతెరువు చూపిస్తున్న గోపాల్ ఎంతోమందికి ఆదర్శం' అంటున్నాడు.

ఆరోగ్యంగా ఉండేందుకు సీజనల్ పండ్లు, కూరగాయలను తినడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో వచ్చే కాలీఫ్లవర్ అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. కాలీఫ్లవర్‌లో అనేక పోషకాలు, మొక్కల ఆధారిత సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్‌తో సహా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కాలీఫ్లవర్‌తో బోలెడు లాభాలు ...

కాలీఫ్లవర్ చాలా తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. దీనిలో అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకాకుండా.. విటమిన్ సి, ఫోలేట్, విటమిన్ కె వంటి అనేక ఖనిజాలు ఉంటాయి. అయితే కొంతమంది మాత్రం క్యాలీఫ్లవర్‌ను ఎక్కువగా తినకూడదు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలను పెంచుతుంది. మరి కాలీఫ్లవర్ ప్రయోజనాలతో పాటు దానివల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో తెలుసుకుందాం.

ప్రయోజనాలు..

కాలీఫ్లవర్‌లో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో 2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు పొట్టలోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పోషించి మంచి జీర్ణక్రియను నిర్వహించడంలో సహాయపడతాయి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ప్రయోజనకరంగా ఉన్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

- కాలీఫ్లవర్ యాంటీఆక్సిడెంట్ల అద్భుతమైన మూలం. ఇది శరీర కణాలను హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో.. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

కోలిన్ రిచ్ వెజిటబుల్

కాలీఫ్లవర్‌లో కోలిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా మంది ప్రజలు తగినంత పరిమాణంలో తీసుకోరు. 100 గ్రాముల కాలీఫ్లవర్‌లో 44 మిల్లీగ్రాముల కోలిన్ ఉంటుంది. ఇది మహిళలకు సిఫార్సు చేయబడిన 10 శాతం, పురుషులకు 8 శాతం కంటే చాలా అధికమొత్తం. శరీరంలో కోలిన్ చాలా ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. డిఎన్‌ఎను సంశ్లేషణ చేయడంలో.. సరైన జీవక్రియను నిర్వహించడంలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మెదడు అభివృద్ధికి, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థకు కోలిన్ అవసరం.

కొన్ని జాగ్రత్తలు

- ఆరోగ్య ప్రయోజనాలతో పాటు కాలీఫ్లవర్ కొన్ని దుష్ప్రభావాలను కూడా కలిగి ఉంటుంది. థైరాయిడ్ ఉన్నవారు దీనిని తినొద్దని అధ్యయనాలు కనుగొన్నాయి. కాలీఫ్లవర్ 'టి' 3, 'టి' 4 హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఈ ఆరోగ్య సమస్యతో బాధపడేవారు కాలీఫ్లవర్ తినకూడదు.
- కాలీఫ్లవర్‌లో ఉండే విటమిన్ ఎ, బి, సి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే దీనిని రోజూ తినడం వల్ల కొంతమందికి కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. అదేవిధంగా.. పిత్తాశయం లేదా కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు కాలీఫ్లవర్ ఎక్కువ తినొద్దని అంటున్నారు.. బాగా ఉడికించిన కాలీఫ్లవర్‌ని మాత్రమే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.
- కాలీఫ్లవర్‌ను తిన్న తర్వాత కొన్ని రోజులు గ్యాప్ తీసుకోవాలి.. పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నవారు దూరంగా ఉండాలి. కాలీఫ్లవర్‌లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రాళ్ల సమస్య పెరుగుతుంది.

9న 'గేమ్‌ఛేంజర్' టీజర్

రాంచరణ్ నటిస్తోన్న 'గేమ్‌ఛేంజర్' సినిమా నుండి కొత్త అప్‌డేట్ ఒకటి బయటికి వచ్చింది. తాజా సమాచారం ప్రకారం నవంబర్ 9న చిత్ర టీజర్ లాంచ్ చేయబోతున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను లక్నోలో నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో కియారా అద్వానీ, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న ఈ సినిమాకు ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

'పుష్ప-2' తాజా పోస్టర్



అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. సుకుమార్ డైరెక్షన్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి కొత్త పోస్టర్ విడుదల చేశారు. అల్లు అర్జున్, ఫహద్ పాజిల్ ఎదురెదురుగా ఉన్న ఈ పోస్టరుకి 'డిస్ట్ ఆఫ్ ది ఇయర్ రాబోతోంది. సిద్ధంగా ఉండండి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. త్వరలోనే ఈ చిత్రం నుండి ట్రైలర్ విడుదల కాబోతోంది.

'సన్‌ఫ్లవర్స్..' ఆస్కార్‌కి ఎంపిక

'సన్ ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్ టు నో' అనే భారతీయ షార్ట్ ఫిలిం 2025 ఆస్కార్‌కు అర్హత సాధించింది. చిదానంత ఎస్ నాయక్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆస్కార్ రేసుకు అర్హత దక్కించుకుందని చిత్ర నిర్మాత తెలిపారు. పలు హాలీవుడ్ చిత్రాలతో పోటీపడిన ఈ చిత్రం ఆస్కార్ బరిలో ఎంట్రీ ఇవ్వటంతో నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. లైవ్ యాక్షన్ విభాగంలో తమకు అవకాశం దక్కినట్లు పేర్కొన్నారు. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ -2024 ఉత్తమ షార్ట్ ఫిల్మ్ విభాగంలో ఈ చిత్రాం అవార్డు దక్కించుకుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషలకు చెందిన 17 చిత్రాలతో పోటీపడి తొలిస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. 16 నిముషాల పాటు నిడివితో ఉన్న ఈ షార్ట్ ఫిలింను కన్నడ జానపద పథ ఆధారంగా తెరకెక్కించారు. ఓ వృద్ధురాలి కోడిని కొందరు దొంగలించటంతో కథ ప్రారంభం అవుతుంది. ఎలాగైనా సరే దానిని కనుగొని ఆ కోడిని తిరిగి తెచ్చుకోవడం కోసం ఆమె పడే తపనను ఇందులో దర్శకుడు చూపారు. ఇప్పటికే కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో సత్తా చాటిన 'సన్ ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్ టు నో' చిత్రం ఆస్కార్ అవార్డును కూడా దక్కించుకుంటుందని ఆశిస్తున్నారు. మైసూరుకు చెందిన నాయక్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఎంబిబిఎస్ పూర్తిచేసిన ఆయన సినిమా నిర్మాణ రంగం వైపు అడుగులేస్తున్నారు. ఆయన నిర్మించిన ఈ సినిమా ఆస్కార్‌కు అర్హత సాధించటంతో తన సొంతవూరైన శివమొగ్గలో సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే భారత్ నుంచి 'లాపతా లేడీస్' ఆస్కార్ బరిలో ఉన్న విషయం తెలిసిందే. కిరణ్ రావు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది.

8 నుంచి ఓటీటీలో 'దేవర'

ఎన్టీఆర్ నటించిన బ్లాక్‌బస్టర్ సినిమా 'దేవర' త్వరలో ఓటీటీలో విడుదల కానుంది. దసరా సందర్భంగా సెప్టెంబర్ 27న ఈ చిత్రం విడుదలైన విషయం తెలిసిందే. జాన్వీకపూర్ తొలిసారిగా ఈ చిత్రంతోనే వెండితెరపై మెరిసింది. ఇందులో సైఫ్ అలీఖాన్, శ్రుతి మరాఠే, ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్ వంటి స్టార్లు కీలక పాత్రల్లో నటించారు. ఈనెల ఎనిమిదో తేదీన తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళంలో స్ట్రీమింగ్ కానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా తెలిపింది. హిందీ వర్షన్ మాత్రం ఈనెల 22న ఓటీటీలోకి రానున్నట్లుగా సమాచారం. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ కెఇ ఈ సినిమాను నిర్మించారు. అనిరుధ్ అందించిన సంగీతం ఈ మూవీకి ప్రధాన బలంగా నిలిచింది.

యువ క్రికెటర్లకు సదవకాశం

- 8నుంచి దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా టూర్‌కు భారత యువ క్రికెటర్లు బృందం బయల్దేరి వెళ్లింది. ఈ టూర్‌లో భాగంగా భారతజట్టు దక్షిణాఫ్రికా జట్టుతో నాలుగు టి20ల సిరీస్‌ల ఆడనుంది. భారత యువ జట్టుకు కెప్టెన్‌గా మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించనున్నాడు. ఇరుజట్ల మధ్య మూడు టి20ల సిరీస్ నవంబర్ 8నుంచి ప్రారంభం కానుంది.

సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు ఇంతకుముందు శ్రీలంక, బంగ్లాదేశ్‌లపై సిరీస్‌లను చేజిక్కించుకున్న ఉత్సాహంతో ఈ పర్యటనకు బయల్దేరి వెళ్లంది. ఈ ఏడాది వెస్టిండీస్-అమెరికా వేదికలుగా జరిగిన టి20 ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఆ తర్వాత పర్యటనల్లో షార్ట్ ఫార్మాట్ సిరీస్‌లో అదరగొడుతోంది. దక్షిణాఫ్రికాలోని నాలుగు వేదికల్లో టి20 సిరీస్ జరగనుంది. డర్బన్, గెబెర్హా, సెంచూరియన్, జొహన్నెస్‌బర్గ్‌లలో మ్యాచ్‌లు జరగనున్నాయి.

షెడ్యూల్...

నవంబర్ 8 : తొలి టి20	డర్బన్	రా.8.30గం॥లకు
నవంబర్ 10 : రెండో టి20	గెబెర్హా	రా.7.30గం॥లకు
నవంబర్ 13 : మూడో టి20	సెంచూరియన్	రా. 8.30గం॥లకు
నవంబర్ 15 : నాల్గో టి20	జొహన్నెస్‌బర్గ్	రా.8.30గం॥లకు

సీనియర్ ఆటగాళ్లు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరి వెళ్లగా.. యువ క్రికెటర్లతో కూడిన భారత బృందం సఫారీ గడ్డపై అడుగిడింది.

జట్లు...

ఇండియా: సూర్య కుమార్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్లు), రింకు సింగ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణ్‌దీప్ సింగ్, వరణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, ఆకాశ్‌దీప్ సింగ్, విజయ్ కుమార్ వ్యాషక్, ఆవేశ్ ఖాన్, యశ్ దయాల్.

దక్షిణాఫ్రికా: మార్క్రమ్(కెప్టెన్), బార్ట్‌మన్, కొర్జే, ఫెరైరీ, హెడ్రిక్స్, జాన్సెన్, క్లాసెన్, క్రుజెర్, మహరాజ్, మిల్లర్, మోఫ్వానే, నాబా పేటెర్, రికెల్టన్, సిమెలనె, స్టబ్స్.

4వ స్థానంలో మంధాన

- టాప్-10లో హర్మన్‌ప్రీత్‌కు చోటు
- ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్లు సత్తా చాటారు. భారత, న్యూజిలాండ్ క్రికెటర్లు తమ స్థానాలు, పాయింట్లను మెరుగుపర్చుకోవడం విశేషం. టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (654) మూడు స్థానాలు ఎగబాకి 9వ ర్యాంకుకు చేరింది. కివీస్‌పై వన్డే సెంచరీ బాదిన మంధాన ర్యాంకింగ్స్‌లో ఎలాంటి మార్పు లేదు. మంధాన (728) రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. గతంతో పోలిస్తే 703 పాయింట్ల నుంచి 728కి చేరింది. దీంతో టాప్-3 ర్యాంకుకు చేరువగా వచ్చింది. లారా వాల్వార్డ్ట్ (756), నాట్ స్కివెర్ బ్రంట్ (760), చమరి ఆటపట్టు (733) టాప్-3లో ఉన్నారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (538) భారత్ తరఫున టాప్-20లో నిలిచిన మూడో ప్లేయర్ కావడం విశేషం. ప్రస్తుతం ఆమె ఒక ర్యాంక్‌ను మెరుగుపర్చుకుని 19వ స్థానంలో నిలిచింది. బౌలర్ల విభాగంలో దీప్తి శర్మ 703 పాయింట్లతో 2వ స్థానంలో నిలువగా.. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లెస్టోన్ (770) టాప్‌లో ఉంది. భారత యువ బౌలర్ ప్రియా మిశ్రా ఏకంగా 77 స్థానాలను మెరుగుపర్చుకోవడం గమనార్హం. దీంతో తొలిసారి వందలోపు ర్యాంకుల్లోకి వచ్చింది. ప్రస్తుతం 271 పాయింట్లతో 83వ స్థానం దక్కించుకుంది. రేణుకా సింగ్ (424) కూడా నాలుగు స్థానాలను మెరుగుపర్చుకుని 32వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో దీప్తి శర్మ ఒక్క ప్లేయరే భారత్ నుంచి టాప్-10లో ఉంది. ఆమె 378 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. ఈ విభాగంలో దక్షిణాఫ్రికా క్రీడాకారిణి మరిజన్నె కాప్ (404) అగ్రస్థానంలో ఉన్నారు.

ఎటిపి ఫైనల్స్‌కు జకోవిచ్ దూరం

టూరిన్(ఇటలీ): ఎటిపి ఫైనల్స్‌కు స్టార్ ఆటగాళ్లకు దూరమవుతున్నారు. నవంబర్ 10 నుంచి ఇటలీలోని టురిన్ వేదికగా జరిగే ఈ టోర్నీకి ఇప్పటికే పలువురు స్టార్లు దూరం కాగా.. తాజాగా మాజీ చాంపియన్ నొవాక్ జకోవిచ్ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకోని జకోవిచ్ టోర్నీ నుంచి వైదొలిగాడు. 2023లో ఏటీపీ ఫైనల్స్ చాంపియన్ అయిన జకో చివరగా షాంఘై మాస్టర్స్‌లో ఆడాడు. ఆ టోర్నీ ఫైనల్లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో ఓడిన అతడు మళ్లీ రాకెట్ పట్టలేదు. ప్రతిష్ఠాత్మక ఏటీపీ ఫైనల్స్‌కు దూరమవ్వడం తనకు ఎంతో బాధగా ఉందని జకోవిచ్ అన్నాడు. తన కోసం ఎదురుచూసే అభిమానులకు సారీ చెబుతూ టెన్నిస్ లెజెండ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో జకోవిచ్ మోకాలి కండరాల గాయంతో బాధ పడ్డాడు. ఆ గాయం మళ్లీ తిరగబెట్టడంతో అతడు ఏటీపీ ఫైనల్స్ ఆడకూడదనే నిర్ణయానికి వచ్చాడు.

యుపికి జైపూర్ ఝలక్

- ప్రొ కబడ్డీ సీజన్-11

హైదరాబాద్: ప్రొ కబడ్డీ సీజన్-11లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న యుపి యోధాకు జైపూర్ పింక్ ప్యాంథర్స్ ఝలక్ ఇచ్చింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మంగళవారం జరిగిన కబడ్డీ పోటీల్లో జైపూర్ జట్టు 33-30 పాయింట్ల తేడాతో యుపి యోధాను చిత్తుచేసింది. మ్యాచ్ ముగియడానికి రెండు నిమిషాల ముందు వరకు ఐదు పాయింట్లతో వెనుకబడ్డ జైపూర్ జట్టు చివర్లో వరుసగా పాయింట్లు సాధించి విజేతగా నిలిచింది. జైపూర్ జట్టులో నీరజ్ నర్వాల్(9), అర్జున్ దేశ్‌వాల్(5) రైడ్‌లో రాణించగా.. రేజా(5), సుర్జీత్(4) ట్యాకిల్స్‌లో సత్తా చాటారు. ఇక యుపి జట్టులో భరత్(7), హితేశ్(5) రైడ్స్‌లో సత్తా చాటగా.. సుమిత్(5), ఆషు ట్యాకిల్స్‌లో మెరిసారు. ఈ గెలుపుతో జైపూర్ జట్టు 8వ స్థానానికి ఎగబాకగా.. యుపి మూడో స్థానంలోనే కొనసాగుతోంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68